దేశపు ప్రభుత్వం యీ గనులను జాతీయం చేయాలని తీవ్రంగానే ఆలోచించినా పరిమితులనుబట్టి ప్రయత్నం విరమించుకున్నదని ఉభయ కారకమైన యితర విధానాలను అవలంబించగలదని శ్రీ మాలవియా చెప్పడివేశారు.

ప్రయివేటు గనులకు ప్రభుత్వంనుంచి ప్రోత్సాహం మిన్నగలదనీ గనుల నిర్వహణను కలిపివేయడంద్వారా ఉత్పత్తి పెరుగుతుందంటే అందుకు పూనుకుంటానని శ్రీ మాలవియా చెప్పారు.

దేశంలో సుమారు 860 బొగ్గుగనులున్నాయి. కాని యిందులో సగం గుట్టుకో స్వయంపోషకాలుగావు. అరిష్టంగా నిలబడేవిగావు. అంచేత వీటి సంయుక్తీకరణంద్వారా ఉత్పత్తిని పెంచాలని ప్రభుత్వం భావించుతున్నది. చిన్న గనుల యజమానులు స్వయంగా తామే కలిసి నిర్వహించాలని ప్రభుత్వం అభిలషిస్తున్నది. లేనిపక్షంలో తామే అందుకు పూనుకోగలరు అని శ్రీ మాలవియా చెప్పారు.

పశ్చిమబెంగాల్ కోరుకున్న హక్కుల తీగానా విషయంలో తాను ముఖ్యమంత్రి శ్రీ బి. సి. రాయ్ కల్పుకు సంప్రదించామని, నిరిగి కల్పుకుంటామని శ్రీ మాలవియా చెప్పారు.

ప్రయివేటురంగంలో గల కొన్ని కర్మాగారాలు మరింత విస్తృతమవడానికి ప్రభుత్వం అంగీకరిస్తుందా అడిగితే చిందరవందరగా అని పెరగడానికి అంగీకరించమనీ, ప్రభుత్వరంగంలోనే యిప్పుడున్న మూడు రిఫైనరీలూగాక మరొకటి నడుస్తున్నదనీ అనీ వృద్ధిపొందాలి కదా" అన్నారు శ్రీ మాలవియా.

స్వర్ణప్రాజక్టు నిర్మాణం

ఇరిగేషన్ మంత్రి తనిఖీ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మే 19: గోదావరి ఉపనది స్వర్ణపై నిర్మాణము చేసే ప్రాజక్టు పని త్వరగా జరిపించాలనీ, గ్రామస్థులకు ఇవ్వవలసిన పరిహారం సాధ్యమైనంత త్వరలో ఇప్పించాలనీ ఆంధ్ర ప్రదేశ్ నీటి పారుదలశాఖా మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి మొన్న స్వర్ణ ప్రాజక్టు స్థలాన్ని దర్శించినప్పుడు ఉద్యోగులకు సలహా ఇచ్చారు. ప్రాజక్టు దగ్గర జరుగుతున్న పని వివరాలనుగూర్చి ఎగ్జిక్యుటివు ఇంజినీరు శ్రీ ఏలేటి పట్టాభిరామయ్య మంత్రికి వివరించి చెప్పారు. మంత్రి వెంట చీఫ్ ఇంజినీరు వెంకట్రావుగారు, సూపరింటెండింగ్ ఇంజినీరు శ్రీ ఇబ్రహీం వున్నారు.

స్వర్ణపై కౌలిగ్రామం దగ్గర నిర్మిస్తున్న డాముకు 47 లక్షల 98 వేల రూపాయలు వ్యయమవుతుందని అంచనా వేశారు. దీనివల్ల పదివేల ఎకరాలకు నీరు లభిస్తుంది. ఇప్పటికే యజమాన్యమంత్రి రెంబేళ్ళ శ్రీకృష్ణ మరియు స్వర్ణ ప్రాజక్టుకు కంట్రాక్టరు పాటిబండ్ల శ్రీకృష్ణ ఈ ప్రాజక్టు దర్యాప్తు పూర్తి అయింది. ఈ పనికి స్వర్ణ ప్రాజక్టుకు మూడు లక్షల రూపాయలు కేటాయించి రెండులక్షల ఖర్చు చేయాలని కోరారు. త్వరగా పని జరగాలంటే ఈ ప్రత్యేక కేటాయింపు అక్కడి ప్రజాప్రతినిధులు మంత్రిని విన్నవించారు. మునిగిపోయే భూములకు త్వరగా పరిహారము ఇప్పించాలనీ గ్రామస్థులు కోరారు. వచ్చే నెల చివరిలోగా పరిహారము ఇవ్వాలని ఉద్యోగులకు మంత్రి ఆజ్ఞలిచ్చారు.

దారిలో చించోలి, ధర్మ, బంబుల్ కపుట్ల, పారంగపురం, జోలిగ్రామస్థులు స్వర్ణ ప్రాజక్టు త్వరగా పూర్తి చేయించాలనీ, రాస్తాలు, విద్యుచ్ఛక్తి, పంటలకు నీరు త్వరగా ఇప్పించాలనీకోరారు. ఉద్యోగవిహించివుంటే క్రమముగా అన్నీ లభించగలవనీ, కడెంనుంచి కొన్నియంత్రాలు తరలింపబడుతున్నవని చెప్పారు. పప్పగింపివలని త్వరగా తీయకపోతే కంట్రాక్టరు అపరాధము చెల్లించవలసి వుంటుందని హెచ్చరించారు.

స్వర్ణపై పట్టుకవగూర్చి ఒకకథ ప్రచారములోవుంది. పరశురాముడు యజ్ఞముచేయగా బుత్విక్కులదక్షిణలకు డబ్బులేకపోయింది. అతడు తపస్సుచేసి స్వర్ణప్రవాహాన్ని రప్పించి బుత్విక్కులకు పుష్కలముగా డబ్బుఇచ్చాడు. ఇప్పటికీ ఈ నదిలో విలువగలరాళ్ళు దొరుకుతూ వుంటాయని గ్రామస్థులు చెపుతారు.

బెంగుళూరు యంత్ర పరికరాల ఫ్యాక్టరీ



బెంగుళూరు యంత్రపరికరాల ఫ్యాక్టరీలో తయారైన చేతిగడియారాలు.

[ఆంధ్రపత్రిక బెంగుళూరు ప్రతినిధి]

హిందూస్తాన్ మెషీన్‌టూల్స్ (యంత్ర పరికరాల కర్మాగారం) బెంగుళూరులోని కేంద్రం ప్రభుత్వ ఆధ్వర్యంలో గత కాలము పంట్లుగా అభివృద్ధి పొందుతూ అటు యాజమాన్యము యిటు కార్మికులు పుణ్యమా రెండూ మేలైన సాయిలో పున్నాయనియామధ్య లోక్ సభలో కూడా ప్రశంసలందుకున్నాయి. ఇది విస్తృతమై స్వయంపోషకంగా వృద్ధిపొందడమేగాక యిది వున్న జలగాల్లో ప్రాంతంలోనే మరో ఉత్పత్తి కేంద్రాన్ని కూడా నాంతి అధారాలతో నిర్మించుకున్నది. ఇదిగాక యింకా రెండు కేంద్రాలను స్థాపించనున్నామని "హెచ్.ఎమ్.టీ" [యంత్ర కర్మాగారం] పకటించింది. ఇందులో ఒకదానికి పంజాబులో చురుకుగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. రెండోదానిని, ఎనుతుల కనువైనచోట నిర్మిస్తామని భారీపరిశ్రమలమంత్రి శ్రీకృష్ణమాచారి అన్నారు.

బెంగుళూరులో విస్తృత పథకం

ఇప్పటి ఉత్పత్తిని రెండింతలు 1963 నాటికి చేయగలిగేటట్లు యీ కర్మాగారం వృద్ధి అయింది. ఈ విస్తృతీకరణ పథకానికి, 291 లక్షల వ్యయం కాగలదు ఇందులో విదేశీ మారకద్రవం 105 లక్షలు.

మూడోప్రణాళికలో ఒక పెద్దపరిశ్రమ పరికరాలలో మరో యంత్రపరికరాల ఫ్యాక్టరీని 500 లక్షల వ్యయంతో నిర్మించాలని అనుకుంటున్నారు. పింజోర్ ఉత్పత్తి కేంద్రానికి ప్రారంభదశలోనే 400 పెద్దయంత్రాలు కావాలి. అవ్వడం లేదని అది పాలేవ పయ్యి పరికరాలను సత్వరమే సమకూర్చవలసి వస్తుంది.

ఈ కాలమువరకు ఇదివరకు యంత్రాలలోను 200 యీ హెచ్.ఎమ్.టీ (కర్మాగారం) యొక్క రెండు యూనిట్లు నుస్తాయి. బెంగుళూరులోని రెండు యూనిట్లలో పింజోర్ కేంద్రములో తయారు అయ్యే పరికరాలు. సాధారణమైనవి భారీఅయినవి యింయమించు 2 నుంచి 15 టన్నులవరకూ వుంటాయి.

ఈ 4 కేంద్రాలలోను యిలా కేటాయింపుగా వుంటాయి.

	హెచ్.ఎమ్.టీ. బెంగుళూరు 1 మరియు 2	పింజోర్ కేంద్రం	మరో కేంద్రం
1.	లేథులు	మిల్లింగు యంత్రాలు	డ్రిల్లింగు యంత్రాలు
2.	గ్రైండర్లు	గ్రిత్రిక యంత్రాలు	బోరింగు యంత్రాలు
3.		గేరింగు యంత్రాలు	ఇతర ప్రత్యేక సాధనాలు

బెంగుళూరులోని రెండో ఉత్పత్తి కేంద్రానికి అవసరమైన నిపుణులకు యీ కర్మాగారపు శిక్షణశాఖలో నే శిక్షణ పూర్తి అయింది.

ఎగుమతి

పశ్చిమ జర్మనీ, స్విజ్జర్లాండులతో హెచ్.ఎమ్.టీకి ఎగుమతి సంబంధాలున్నాయి. పోగే ఐరోపాలోకూడా ఈయంత్రాలకు మార్కెట్టు సంపాదించగలగడానికి తోడ్పడ్డాయి. ఎందుకంటే యీ పరికరాల వ్యాపారాలు కూడా పరశురాలకేమీ తీసిపోరు పరికరాలు తీసి పారేయడమూ ఏమీ తీసిపోరు.

వీటిని స్థాపించడానికి ఐరోపా పరశురాలకంటే ఎక్కువ ధేమీకాదు. పైగా మన పరశురాలు విడుదలచేసే పద్ధతి కూడా చీలుగా వుకటుంది.

అనుబంధ కేంద్రాలు

ఈ భారీ పరికరాల ఉత్పత్తి కేంద్రాల కనుబంధంగా స్క్రూలు, విత్తులు మొదలు, విద్యుత్ పరికరాలు, అయస్కాంతాలు మున్నగునవి తయారు చేసే అనేక చిన్నకేంద్రాలున్నాయి. ఇలాంటివి 9 రకాల వర్క్ షాపులున్నాయి. మరికొన్ని పింజోర్ కేంద్రానికి అనుబంధంగా ఏర్పరుస్తారు.

పాంతి సమయాలలో కూడా యీ హెచ్. ఎమ్. టీ ఉత్పత్తి చేయడానికి కారంభించింది. 1951 జనవరిలోనే పాంతి డిజైన్‌లో లేథీ సుయిగ్ నిర్మించింది.

ప్రత్యేక పరికరాల ఉత్పత్తి

ప్రత్యేక అవసరాలకు పనికివచ్చే పరికరాలను హెచ్. ఎమ్. టీ తయారు చేయనున్నది. ముఖ్యంగా కార్మికులకు పనికివచ్చే యంత్రాలను తయారుచేసే ప్రపంచ ప్రఖ్యాతి రెనాల్డ్స్ [ఛైన్స్] కంపెనీతో కొప్పందం కుదుర్చుకున్నారు కూడాను.

ఈ ప్రత్యేక పరికరాలకు కూడా మూడో ప్రణాళికాకాలములో మంచి మార్కెట్ లభ్యం కానున్నదని అనుకుంటున్నారు.

చిన్నచిన్న విద్యుత్ కేంద్రాల స్థాపనకు జెక్ సహాయం

వాణిజ్యబృందం నాయకుడు శ్రీ ప్రవా హామీ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మే 19. విద్యుచ్ఛక్తి కొరతిని అధిగమించే నిమిత్తము ఆంధ్రప్రదేశ్‌కు తమ దేశము చిన్న చిన్న విద్యుత్ పుట్టి పరికరాలను (హైడ్రో పవర్ ప్లాంట్స్) సప్లయి చేయగలదని చెకోస్లొవేకియా వాణిజ్య బృందం నాయకుడు శ్రీ యం. ప్రవా నేడు ఇక్కడ చెప్పారు. 1500 కిలోవాట్ల శక్తి గల ఒక యూనిట్ ఒక్కటి దాదాపుగా 18 నుంచి 19 లక్షలవరకు వుంటుంది. చిన్న విద్యుత్ పైన విద్యుత్ కేంద్రాలు ఏర్పరచే వరకు తమదు పాలును సంవత్సరాల పాటు విద్యుత్తును పుట్టిస్తే చేసే పరకాలకొద పాగించుటకు ఇవి ఉపయోగిస్తాయి.

సాధ్యమైనంత త్వరగా దీనిని తమ దేశము సప్లయి చేయగలదనీ, అయితే లాంఛనాలు అన్నీ పూర్తి అయి ఇది ఉపయోగములోకి వచ్చేందుకు ఒక సంవత్సరం పట్టవచ్చునని శ్రీ ప్రవా చెప్పారు.

మద్రాసుకు బయలుదేరే ముందు "రిట్జ్" హోటల్లో ప్రతికా ప్రతినిధులతో మాటాడుతూ ఆప్యాయతమైన ఆతిథ్యము ఇచ్చినందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, మంత్రులు, ఉద్యోగులకు కృతజ్ఞత తెలియజేశారు.

తాము ప్రభుత్వమునకు, పారిశ్రామికవేత్తలకు సూచించిన 40 పరిశ్రమల ద్వారా ఆంధ్రప్రదేశ్ లాభము పొందవచ్చని శ్రీ ప్రవా చెప్పారు.

ప్రదేశపరి తాము ఎగుమతి దారులకు దిగుమతులకు లేదనీ తెలుపుతే వాణిజ్య బృందము సూచించిన పరిశ్రమలు పరిశీలించదలచిన వ్యక్తి రాష్ట్ర ప్రభుత్వము, పారిశ్రామిక వేత్తలజతనీ శ్రీ ప్రవా అన్నారు.

తమదేశము పశ్చిమ బెంగాల్‌కు అతి పాకేజ యూనిట్లను సరఫరా చేసే వున్నట్లు ఆయన తెలియజేశారు. అవసరమైతే పెద్దయంత్రాలను కూడా తమదేశము సరఫరా చేయగలదనీ, అయితే రాష్ట్ర ప్రభుత్వమునుండి ఎల్లాంటి అభ్యర్థన అందలేదని అన్నారు.

పింగాణీ, సీమెంటు, ఇటుక పరిశ్రమల నిపుణుడు శ్రీ కె. ఆర్బ్లిక్ ఒక ప్రశ్నకు సమాధానము ఇస్తూ ఇప్పటికే చర్చించినట్లు తెలియజేశారు. ఈ కర్మాగారం ఏర్పాటువలన రాష్ట్రంలో లభ్యమయ్యే ముడిసరుకులను వినియోగించవచ్చునన్నారు.

నగరములోను, ఇతర ప్రాంతాలలో ఇటుకలు చేసే కర్మాగారమును స్థాపించుటకు అవకాశము లున్నవనీ, రు. 60 లక్షల ఖర్చుతో ఒక కర్మాగారం ఏర్పాటుచేస్తే సంవత్సరానికి 150 లక్షలు ఇటుకలు తయారు అవుతాయి.

భారతానికు ఆధునిక సైనిక సామగ్రి

అగ్రరాజ్యాలు పోటీపడుతున్నట్లు పాక్ ప్రతినిధి ఆరోపణ

రావల్పిండి, మే 18: అత్యాధునికమైన సైనికపరికరాలు, విమానాలు భారతానికు ఎవరు ముందు సరఫరా చేయాలనే విషయంలో అగ్రరాజ్యాలు పోటీ పడుతున్నందున భారత దేశపు దురాక్రమణ పథకాలకు మద్దతు లభిస్తున్నదని పాకిస్తాన్ విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నేడు అన్నారు.

ఇందువల్ల పాకిస్తాన్ పై నిరపాయకరమవుతుందనీ, భారతదేశం పొందుతున్న చిన్న చిన్న రాజ్యాలలో భయాందోళనలు పెరుగుతాయనీ, ఈ ప్రాంతమంతటా అస్థిరత్వం వృద్ధి చెందుతుందనీ అయన అన్నారు.

భారతరక్షణమంత్రి ఇటీవల కాశ్మీర్ సమస్యపై ఢిల్లీలో చేసిన ప్రసంగాలు భారతదేశపు దురాక్రమణ చింతకు నిదర్శనాలని అయన అన్నారు.

"బలప్రయోగాన్ని త్యజిస్తామని భారత్ ఏనాడూ అనలేదు. భారత్ పై పాకిస్తాన్ దురాక్రమణ జరిగితే భారతదేశపు అవసరమైతే ఎదురుదెబ్బ తీయగలదు" అని శ్రీ మీనన్ చేసిన ప్రకటనను ప్రస్తావించి పాక్ జర్నలిస్టు ప్రతినిధి "ఇది దురాక్రమణ పెస్తామని బహిరంగంగా బెదిరించటం" అని వ్యాఖ్యానించాడు.

పాక్ ప్రతినిధి శ్రీ మీనన్ ప్రకటనలోని రెండవ అంశాన్ని (అంటే పాకిస్తాన్ భారత్ పై దురాక్రమణ జరిగితే అన్న భాగాన్ని) గమనించనట్లు నటించారు.

ఈ పరిస్థితి పాకిస్తానకు పాక్ భద్రతకూ తీవ్రాందోళనకు కలిగిస్తున్నదని ఆయన అన్నారు.

మీనన్ బెదిరింపులు కష్టమైనవి కాకపోతే, అన్నంతపని చేసితీరుతాడనీ పాకిస్తాన్ విశ్వసిస్తున్నట్లుగా ప్రతినిధి అన్నారు.

ఢిల్లీలో బుద్ధ జయంతి

న్యూఢిల్లీ, మే 19: "శ్రీ మహాయాయకుడ్వంద భారతదేశం బుద్ధుని అహింసా సిద్ధాంతాలను అనుసరిస్తున్నదనీ కేంద్రమంత్రి శ్రీ కె. సి. పంత్ ఇవ్వాళ, బుద్ధజయంత్యుత్సవాల సందర్భంలో యిక్కడ చెప్పారు. మహాత్మా గాంధీ సంఘం ఆధ్వర్యాన యిక్కడ జరిగిన బుద్ధజయంతి ఉత్సవాలకు జయన అధ్యక్షతవహించారు.

భారత్‌లో సిలన్ హైకమిషనర్ శ్రీ కొలంబో అలువిహారే యీ సందర్భంలో మాటాడుతూ, "ప్రస్తుత క్లిష్ట పరిస్థితులలో ప్రపంచాన్ని బుద్ధదేవుని అమూల్యమైన సనాతనసిద్ధాంతి మాత్రమే రక్షించగలవన్నారు.

లఫక్ యొక్క ప్రధాన లామా శ్రీ కుషక్ బకూలా ప్రపంచానికు "భారతదేశంలోని ప్రతిఅణువూ తమకు పవిత్రమైనదే"నన్నారు. "ఇక్కడ బుద్ధుడు, మహాత్మాగాంధీ జన్మించారు. ప్రధాని శ్రీ నెహ్రూ పరిపాలన సాగుతున్నది గనుక లఫక్ చాలా లక్షిత పవిత్రస్థలమనీ, బుద్ధదేవుని సిద్ధాంతాలను అనుసరిస్తే ప్రపంచాన్ని పీడిస్తున్న యుద్ధభయం తొలగిపోతుందన్నారు శ్రీ బకూలా.

రాష్ట్రపతి సందేశం

రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ బుద్ధజయంతి సందర్భంలో మహాబోధి సంఘానికి సందేశం పంపుతూ "ప్రస్తుత ప్రపంచ పరిస్థితులలో బుద్ధుని సందేశానికి చాలా ప్రాముఖ్యత గలదని పేర్కొన్నారు "బుద్ధదేవునిబోధనలు శాశ్వతమైనవని" డా॥ రాధాకృష్ణన్ చెప్పారు.

ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి శాసనసభకు ఎన్నికలు

ఉపాధ్యాయులే పోటీచేసేటు రాజ్యాంగం మార్చాలని విద్యామహాసభ తీర్మానం

మద్రాస్, మే 19: ఉద్యోగము చేస్తున్న ఉపాధ్యాయులు లేదా ఉద్యోగమునుండి విరమించిన ఉపాధ్యాయులుమాత్రమే శాసనసభకు ఉపాధ్యాయుల నియోజకవర్గమునుండి పోటీ చేయుటకువీలుగా రాజ్యాంగమును సవరించాలని నేడు ఇక్కడ ముగిసిన మద్రాస్ రాష్ట్ర 62 వ విద్యామహాసభలో ఒకతీర్మానము చేశారు.

పెక్కండిరి విద్యాకొలాము 11 సంవత్సరాలు వుండాలని 11 వ సంవత్సరాంతమున పబ్లిక్ పరీక్షలో పుతీర్ణతనుహాయరీ సెకండరీ స్కూలు తరగతులో సమానముగా పరిగణించాలనికూడా విద్యామహాసభ అభిప్రాయపడింది.

ఉపాధ్యాయులు, అన్నితరగతుల వారికి, ఉద్యోగ విరమణ వయస్సు 60 సంవత్సరాలుగా వుండాలని, పింఛను పథకమును అన్నిపాఠశాలలోని అధ్యాపకసిబ్బందికీకూడా అమలుజరగాలని హామీ పొందిన, శిక్షణపొందిన గ్రామీణ ఉపాధ్యాయులు టీచర్లు ప్రభుత్వానికి పండితులకు పింఛనుకలుగు రిటైరు అయ్యేవారికి జీతములో 1/3 (వాలవసంతు) గా వుండాలనికోరుతూ తీర్మానాలు చేశారు.

మరొక తీర్మానముద్వారా ఏ పంచాయతీ యూనియన్ ప్రాంతములోనైనా ప్రాథమికపాఠశాలను ప్రారంభించుటకు ప్రయివేటు యాజమాన్యములుముందుకువస్తే అనుమతి ఇవ్వాలని కోరారు. 6-11 వరకు మధ్య పిల్లలకు నిర్బంధ ప్రాథమికవిద్య అమలు పరచడమునకు ప్రవేటు పాఠశాలలకు ప్రభుత్వం వారి వుండేలాగా విద్యామహాసభ అభిప్రాయపడ్డారు.

ప్రతి ఉపాధ్యాయుడు అయిదవ్వ కొకసారి పునశ్చరణ తరగతులకు హాజరయ్యేటట్లు నిధులు అంగుకు అయ్యే ఖర్చులను ప్రభుత్వము భరించాలని ఒక తీర్మానము చేశారు.

గోదావరి, కృష్ణా డెల్టా రైతు మహాసభ

హైదరాబాద్, మే 20: ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి జూన్‌లో తాడేపల్లిగూడెంలో రైతు పాఠశాల గ్రామంలో గోదావరి, కృష్ణా డెల్టా రైతుమహాసభను ప్రారంభిస్తారు.

గిడ్డంగుల నిర్మాణానికి ఆర్థిక సహాయం

ఉపరాష్ట్రపతి మే 20: గిడ్డంగుల నిర్మాణమునకు గ్రామసహకార సంఘాలకు ఇచ్చే ఆర్థిక సహాయ పరిమితి రు. 10 వేలనుండి రు 12 వేలకు పెంచాలని గ్రామీణ సహకార పరపతి సంఘాలకు విజ్ఞప్తి చేశారు.

మిగులు భవనము సహకార వ్యవసాయాభివృద్ధి సంఘాలు, గ్రామీణాభివృద్ధి సంఘాలలో జాయకొనుటకు మరి పంచాయతీలకు అనుమతి ఇవ్వాలని కూడా విజ్ఞప్తి చేశారు.

పి సంఘాలు స్థిరాయుధములకు ఫ్యాక్టరీల నియామకములో వి వి రూపాన్ దా కృష్ణ సహకార సంఘాలకు ప్రాధాన్యతను ఇవ్వాలని కూడా మరొక విజ్ఞప్తి చేశారు.

పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ పరిస్థితి తర్కనుతెలించిన్నీ మీరు తెలుసుకోవలసిరావట్టయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, మీ పరిస్థితి చిత్రము జాతకాయమున్నూ పంటకే వ్రాసి పంపండి. జ్యోతిషశాస్త్రము లాంటి రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోని మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచి చెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరస్త్రీసమాగమము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, విద్యినిమిత్తములు, లాటరీ, అకస్మాత్ద్రవ్య లాభము మొదలగువానినిగురించి స్పష్టముగా రూపవారీగా వ్రాసి రు. 1.25 న.పై సకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి.పి. ఛార్జీలు ప్రత్యేకం). గుప్తగ్రహచారము లేదా పుష్పరేఖల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము. వివరములు మరూ పూర్తిగా పంపబడును. మేము పంపిన భాగములు మీకు తృప్తిగా లేనియెడల పైకము వాపసు. ఒకసారి పరీక్షించండి. అడ్రసు కింద్రీ క్షులో వ్రాయండి.

Pt. Dev Dutt Shastri. Raj Jyotish (AP) JULLUNDUR City.

పత్తి నూళ్లు

చేతి మగ్గము, మర మగ్గము, అల్లిక మగ్గములకు అన్ని రకములైన నూళ్లు లభించును.

మధుర మిల్సు కంపెనీ లిమిటెడ్,

ఫోన్: 3251 (6 లైనులు) | మధురై రైల్ ఇండియా | తంతి: "HARVEY"

విల్లులు: మధురై, టుటికోరిన్, అంబాసముద్రం (మద్రాస్ స్టేట్) సిరాంపూరి (పశ్చిమ బెంగాల్)

5,00,000 మర కదుళ్లు **100** నెం. వరకు నూలు

పట్టు యిచేయగల నూళ్లు: మడత నూళ్లు, చిక్కులేని నూళ్లు, అల్లిక నూళ్లు, కోన్, పీస్, కండె నూళ్లు, ఒంటి మరియు మడత నూళ్లు, మడత నూళ్లకు ట్రాన్‌బాల్ చుట్టలు నూలు తయారుచేయబడును.

ప్రత్యేకతలు: పగ్గములు — హోల్డ్సు — కాబావాస్ — నాడా బెల్టింగ్ డక్ — టైర్ కార్డ్ — కుట్టు దారములు

పారిశ్రామిక వస్త్రములు: కైర్ కార్డ్ — ఎంబ్రాయిడరీ బోర్డ్ & నాట్స్ — జిక్స్ — మల్టీ — ప్లై & కార్డ్ నూళ్ళు.

మీ దేశంలో విక్రయము:

ఏ. & ఎఫ్. హార్వే లిమిటెడ్.,

ఫోన్: 2421 (4 లైనులు) | పాండ్యన్ బిల్డింగు, మధురై | దక్షిణ ఇండియా | తంతి: 'HARVE'



మరి పెద్దదవుతూ వస్తుంది
బ్యాంక్ ఆఫ్ బరోడాలో
ఒక రికరింగ్ డెపోజిట్ అక్కౌంటును
ప్రారంభించి చూడండి

రికరింగ్ డెపోజిట్ అక్కౌంటులో మీరు రు. 10 అంత తక్కువ మొత్తమునుండి రు. 500 వరకు కడియొక్క గుడిన సంఖ్యను ప్రతి నెలా చెల్లించవచ్చును. మీరు మొదట చెల్లించిన మొత్తమును ప్రతినెలా చెల్లిస్తే సరిపోతుంది.* కాలము మీద 40, 51 లేక 120 నెలల కాలములో మీ యిష్టమును వచ్చిన కాలమునకు పెట్టవచ్చును. మీ నిజమ మొత్తము వృద్ధి అగుటను చూచుటలో మీ ఆనందమునకు అవధులు ఉండవు. అది నెలనెలా పెరగవచ్చుంది మరియు ఏడాది ఏడాది తరిమీద వడ్డీ 4% రక్షవడ్డీ లభిస్తుంది!

అవసరము అయితే మీ పేర ఉన్న మొత్తములో 90% వరకు అప్పు తీసుకోవచ్చును. తప్పనిసరి అయితే కాలపర్యవసానకు రాకముందే దానిని అవధిచేయవచ్చును.

ప్రతి నెల మీరు పెట్టు మొత్తము	40 నెలల తరువాత మీకు వచ్చే మొత్తము	51 నెలల తరువాత మీకు వచ్చే మొత్తము	120 నెలల తరువాత మీకు వచ్చే మొత్తము
రు.	రు.	రు.	రు.
10	428	556	1,477
50	2,140	2,780	7,385
100	4,280	5,560	14,770
500	21,400	27,800	73,850

*మీరు వాయిదా మొత్తమును మా బ్యాంకుయొక్క ఏ బ్రాంచి ఆఫీసులోనైనా చెల్లించవచ్చును. అది ఏ చార్జీలు లేకుండా మీ కాతాకు జమకట్టబడుతుంది!!

పెద్ద మొత్తములకు ఎంతో ఎక్కువ వడ్డీ

మీ దగ్గర కొంచెము పెద్ద మొత్తముంటి ఉంటే, వాటిని పెట్టుటకు బ్యాంక్ ఆఫ్ బరోడా వారి స్థిర నిక్షేపాలు కంటే మంచి అవకాశము వేరే ఏదీ లేదు. 3 ఏళ్ల నిక్షేపాలను ఏడు రు. 88.75 మాత్రము చెల్లించాలి. 5 ఏళ్ల నిక్షేపాలు మీకు రు. 81.00 మాత్రమువడే లభిస్తుంది. ఈ రెండు రకపు నిక్షేపాలకు కాల వ్యవధి తరువాత రు. 100 లభిస్తాయి! మీ డబ్బును [illegible] దానిని పెద్దది చేసుకొనుటకు యిది ఒక చాలాసాటియైన పెట్టుబడి కదా!

ఫిక్సెడ్ డెపోజిట్లు కూడ మీకు లాభసాటియైనవి

మేము ఫిక్సెడ్ డెపోజిట్లను ఒకటి, రెండు, మూడు, నాలుగు, ఐదు సంవత్సరములకు, లేక దాంకా ఎక్కువ కాలమునకు తీసుకొంటాము. ఎక్కువకాలమునకు డెపోజిట్ చేస్తే, మీకు లభించే వడ్డీయొక్క రేటుకూడ ఎక్కువ అవుతూ ఉంటుంది. గరిష్టము సంవత్సరమునకు 5% వడ్డీని పొందగలరు. వడ్డీ సంవత్సరములో రెండుసార్లు, 30వ జూన్ మరియు 31వ డిసెంబరు తారీఖులనాడు లభిస్తుంది.

ఇంకా వివరములకు మీ దగ్గరలోనున్న మా బ్రాంచి ఆఫీసును సంప్రదించండి!

ది బ్యాంక్ ఆఫ్ బరోడా లిమిటెడ్

(స్థాపితము: 1908) హెడ్ ఆఫీసు: బరోడా

బెంగుళూరులోని యంత్రపరికరాల ఫ్యాక్టరీలోని ఒక విభాగం.

ఎ. వి. ఎం. బేసిక్ ట్రైనింగ్ పాఠశాల, బాపట్ల.

1962-63 సంవత్సరానికు చేసిక శిక్షణదరఖాస్తులు అందుకొనుటకు చివరితేదీ 31-5-62 వివరాలకు: హెడ్‌మాస్టరు & కరస్పాండెంటుకు వ్రాయండి. హెడ్‌మాస్టరు.

నెల్లూరు మునిసిపాలిటీ

నీటి పరిశుభ్రతా నిమిత్తమై బంగారుపేట, కొట్టపుముడిసరకులు, స్పిరిట్సు సరఫరా చేయుటకు సీలు చేయబడిన టెండర్లు తేదీ 28-5-62 సా॥ 4 గంటల వరకు కాంచేత తీసుకొనబడును. టెండరు దీపు లట్టు రు. 100/- లను 26-5-62 తేదీనగాని అంతకు ముందుగా వాని చెల్లించవలెను. టెండరు షెడ్యూలు ప్రతీదాని ఖరీదు రు. 2-03 న. పై. ఇతర వివరములు మునిసిపల్ ఇంజనీరు వారికి దరఖాస్తుచేసి పొందవచ్చును.

మునిసిపలు యింజనీరు.

శ్రీ పెండర్సు నోటీసు

మచిలీపట్నం

ఇందుమూలముగా నోటీసు యివ్వడమేమనగా, ప్రభుత్వ హెడ్ క్వార్టర్స్ ఆసుపత్రి, మచిలీపట్నమునకు కొవలసిన ఆహార వస్తువులు మరియు యితర ఆసుపత్రి పరికరములు ఒక సంవత్సరమునకు, స్వీకరించిన తేదీ మొదలు 31-3-63 వరకు సరఫరా చేయుటకు 31-5-62 గురువారం మ॥ 2 గంటల వరకు సూపరింటెండెంటు, ప్రభుత్వ హెడ్ క్వార్టర్సు ఆసుపత్రి, మచిలీపట్నం వారిచే సీలు వేసిన టెండర్లు దాఖలు కేటులలో స్వీకరించబడును.

ఆహార వస్తువులు ఇతర ఆసుపత్రి పరికరముల షెడ్యూలు ఎనిమిది గ్రూపులలో విభజించబడినది. షెడ్యూలు వివరముల కాపీ మరియు రెండు టెండరు ఫారములు ఒకొక్క గ్రూపునకు రు 2/- చొప్పున సూపరింటెండెంటు, హెడ్ క్వార్టర్సు ఆసుపత్రి, మచిలీపట్నం వారి ఆఫీసుకు వ్రాతపూర్వకముగా చేసి చలాను జతపర్చి పొందవచ్చును. రుసుమును చేరుచేరు చలానాలలో రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా లేక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీలలోనైనను లేక ప్రభుత్వఖజానాలలో ఆంధ్రప్రభుత్వ పేరుతో హెడ్ ఆఫ్ అకౌంటు XXIII మెడికల్ మినహాయిస్ మీద కట్టిన చలానాదాఖలు చేసి దరఖాస్తు ఫారములు ఆస్పత్రి

"అతిశూ బాలికల సెకండరీ బేసిక్ ట్రైనింగ్‌స్కూలు, కాజీపేట (వరంగల్ జిల్లా). సెలవు యిభండు రూ. 35/- హాస్టల్ భవనములు కలవు. వివరములకు ప్రిన్సిపాలుగారికి వ్రాయండి.

హెండరు నోటీసు

కంట్రోలర్ ఆఫ్ స్టేషనరీ మరియు ప్రింటింగు,మింట్ బిల్డింగ్స్,మద్రాసు-1 వారిచే నం॥ 1962-63 నకు ప్రభుత్వ ఆఫీసులవద్దనున్న పనికిరాని కాగితము లను కొనుటకు మరియు తిరిగింపుటకు సీలువేసిన హెండర్లు 11-6-62 నకు 3 గంటలవరకు తీసుకొనబడును.

హెండర్లు సీలువేసిన కవరులో కవరుపై "హెండర్లు ఫర్ డిఫరెన్ట్ ఆండ్ రియూజబుల్ ఆఫ్ పేస్ట్ పేపర్" అనివ్రాసి కంట్రోలర్ ఆఫ్ స్టేషనరీ & ప్రింటింగు మద్రాసు వారికి పంపవలెను. మిగిలిన వివరములకు 16-5-62 గాజెట్టు సెంటు జార్జి గెజెట్ చూడవలెను.

(సం) సి. డి. జానకిరామన్, కంట్రోలర్ ఆఫ్ స్టేషనరీ & ప్రింటింగ్. ఆఫీస్ ఆఫ్ ది కంట్రోలర్ ఆఫ్ స్టేషనరీ& ప్రింటింగ్, మింట్ బిల్డింగ్స్, మద్రాసు-1. 11-5-62.

1956కంపెనీలచట్టం విషయములోను కాజ్ గ్లాస్‌వర్క్సు లిమి॥ (లిక్విడేషనులో నున్న కంపెనీ) విషయములోను

O. P. 34/1958 లోని O. S. A నెం. 2/1959 యందు ఆంధ్రప్రదేశ్ హైకోర్టుజారీచేసిన24-11-1961 తేదీ గల జడ్జిమెంటుమీద నెం: 246/1962 నిబిలో అపీలుమీద 12-4-1962 తేదీ గల సుప్రీంకోర్టు ఆఫ్ ఇండియావారు జారీచేసిన డిక్రీనుసరించి ఆఫీషియల్ లిక్విడేటరు, హైకోర్టు ఆఫ్ ఆంధ్రప్రదేశ్, హైదరాబాదువారిచే ఈ క్రింద వివరింపబడిన ఆస్తులను, మొత్తముగా గాని,లేక యూనిట్టు లేక యూనిట్ గా విభాగించిగాని కొనదలచిన వారినుండి 1962 జూన్ 15 వ తేదీ సా॥ 4-30 గంటలవరకు ఆఫర్లు కోరబడుచున్నవి.

అమ్మబడు ఆస్తులు :

యూనిట్ I. సికింద్రాబాద్ నుండి కొంపాయికి పోవు ప్రధాన రైలు మార్గము ప్రక్కగా సనత్ నగర్ పేసెంజర్ రైల్ స్టేషనింగ్ సమీపమున, కార్మిక వసతి గృహాలతో కూడి తమ విస్తీర్ణము సుమారు 30-00 ఎకరములు గల భూమి.

యూనిట్ II భూర్తిగా ప్రహారీ గోడ చేయబడిన భూమి, బిల్డింగులు చేరి 17 ఎకరముల విస్తీర్ణం. ఇందులో కంపెనీకి చెందిన ఫ్యాక్టరీ బిల్డింగులు అన్నియు సెలకొల్పబడి [redacted] వస్త్రిక సంబంధిత వస్తువులని (కొన్ని మినహాయింపు సామగ్రియు కాలవయిటు కలవు మరియు స్టాకులు వగైరా.

యూనిట్ III: ప్రస్తుతము సామగ్రి-పలు రకములైన, పరిమాణముల యినుప గర్డర్లు,ట్రాస్‌లు, ఫ్లాట్సు, గుండ్రని కాడ్సు వగైరా.

యూనిట్ V షీటుగ్లాస్ మెషినరీ.

యూనిట్ VI గ్లాస్ తయారు చేయు సామగ్రి - ఇందు విదేశీ తయారైన సెమీ ఆటోమేటిక్ మిక్సింగు మరియు హాలోవేర్ మ్యానుఫ్యాక్చరింగ్ ప్లాంట్, ప్రెసెస్, కటింగు అండ్ మెల్టింగ్ ప్లాంటు, వర్కుషాపు మెషినరీ, స్టీమింగ్ అండ్ కార్బొనేటరు షాపు మెషినరీ,మరియు ఎలెక్ట్రిక్ బిల్డింగ్ ఎక్విప్‌మెంటు వగైరా.

యూనిట్ VII: అనేక రకములైన లోతు యినుము మూసలు(కొంతవరకు విదేశీ తయారు), అనేక రకములైన పీపాలు, లోటాలు, గ్లోబులు, పాసర్లు, పేట్లు, కూజాలు, ఎలెక్ట్రిక్ షేడ్స్ వగైరా.

యూనిట్ VIII: లారీ వేయింగు బ్రిడ్జి, అట్లాస్ తయారు, 10టన్నుల తూనిగల కపాసిటీ గలది.

యూనిట్ IX: ఫర్నీచరు మరియు కిటికీలు.

యూనిట్ X: గ్లాస్ సామగ్రి తయారు నకు కావలసిన ముడి సామగ్రి.

యూనిట్ XI: స్టోర్సు సామగ్రి.

ఒక్కొక్క యూనిట్‌లోను గల ఆస్తుల పూర్తి వివరములు, వేలము చరతులు కావలసినవారు అఫీషియల్ లిక్విడేటరువారి ఏజెంటు ద్వారా నెం: 3-4-854, బర్కతపుర, హైదరాబాద్, ఫోన్ నెం. 34565, నుండి పొందవచ్చును.

ఆస్తులను తనిఖీ చేసికొన గోరువారు రోజెంటు ఉ తియ్యలమీద పని దినములలో పని వేళలలో మేనా కైనను చూచుకొనవచ్చును.

ఎ. లక్ష్మీనారాయణ, అఫీషియల్ లిక్విడేటర్ తరఫున, కాజ్ గ్లాస్ వర్క్సు లిమిటెడ్ (ఇన్ 5-4-63|| లిక్విడేషన్) హైదరాబాద్.

SGI Line

ది షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్.

రిజిస్టర్డు ఆఫీసు: స్టీల్ స్ట్రిట్ హౌస్, 4వ అంతస్తు, దవ్‌షివాడ్, బాంబే-1.

మద్రాసు-నాగపట్నం/స్ట్రెయిట్స్ కు "స్టేట్ ఆఫ్ మద్రాస్"

మద్రాసు నుండి 7-6-62 తేదీనను నాగపట్నం నుండి 8-6-62 తేదీనను పై నౌక ప్రయాణమైనదనును. ఇతరవివరములకు మాతో సంప్రదించండి.

ఏజంట్లు:

కే. పి. వి. పీర్.మహమ్మద్ కాదర్ అండ్ కంపెనీ.

41, లింగిచెట్టివీధి, మద్రాసు-1. ఫోన్: 22761 తంతి:"SHIPINDIA"

పండగశాల్రై, నాగపట్నం. ఫోన్ నెం: 72. తంతి:"SHIPINDIA"

కర్ణాటక సంగీత కేంద్ర కళాశాల

"బ్రాడీ క్యాసిల్", గ్రీన్ పేస్ రోడ్డు, రాజా అన్నామలైపోస్టు, మద్రాసు-28.

1962-63 మొదటి నం॥ సంగీత విద్వాన్ బిరుదు కోర్సులో ప్రవేశించుటకై దరఖాస్తులు రమ్ కాలేజీచే కోరబడుచున్నవి.

మొదటి సంవత్సరం సంగీత విద్వాన్ బిరుదు కోర్సు చదువుటకై ప్రవేశమునకు 1962-63 సం॥ పై కాలేజీచే దరఖాస్తులు కోరబడుచున్నవి. యీ కాలేజీలోని కోర్సు రెండు సం॥ ఈ కాలేజీలో యీ క్రింద సబ్జెక్టులుగలవు.

ముఖ్య సబ్జెక్టులు: 1. వోకల్ 2. వీణ 3. ఫిడేల్ 4. నాగస్వరం 5. ధవుల్

సబ్సిడరీ సబ్జెక్టులు: 1. వోకల్ 2. వీణ 3. ఫిడేల్ 4. మృదంగం 5. ఘటోటువాద్యం 6. మ్యూసికాలజీ (స్పెషల్)

నాదస్వరం మరియు దవుల్ ప్రస్తుతం ముఖ్య సబ్జెక్టుగా చెప్పబడును. యీ సబ్జెక్టు తీసుకున్న అభ్యర్థులకు పై వివరించిన సబ్సిడరీ సబ్జెక్టులలో ఒక సబ్జెక్టు తీసుకోవలెను.

నెలకు రూ. 30 వంతున ఒక సంవత్సరములో 10 నెలలు స్టయిఫండు యివ్వబడును. నాదస్వరం మరియు ధవుల్ అభ్యర్థులకు స్టయిఫండు తీసికొనిన రెండుకోర్సులందు 2/3వంతువరకు మాత్రమే యివ్వబడును.

యీ కాలేజీలో ప్రవేశించుటకు కావలసిన అర్హతలు, వయోపరిమితి యీ క్రింద యివ్వబడినది. మిగిలిన వివరములు మరియు ఇతర దరఖాస్తు ఫారములు ప్రిన్సిపాలుగారివద్దనుండి దరఖాస్తు పెట్టి పొందవచ్చును.

అర్హతలు:-(ఎ) అభ్యర్థి యీ క్రింది డిగ్రీ లేక డిప్లొమాలో ఒకటి కల్గి వుండవలెను.

(i) అన్నామలై విశ్వవిద్యాలయ సంగీత కాలేజీనుండి "సంగీతభూషణం"

(ii) కళాక్షేత్ర, అడయార్, మద్రాసునుండి "సంగీత నిధిమని."

(iii) తిరువేంద్రం,స్వాతితిరునాల్ అకాడమీ ఆఫ్ మ్యూజిక్ నుండి "గాయక"

(iv) ఏ విశ్వవిద్యాలయమునుండైనా కర్ణాటక సంగీతంలో పట్టభద్రులు.

(v) ఆంధ్ర మరియు మద్రాసు విశ్వవిద్యాలయాలనుండి సంగీత డిప్లొమా.

(బి) ఎవరికైతే ప్రత్యేకముగా కర్ణాటక సంగీతం అభిలాష మరియు సేర్పరితనము కలవారికి కాలేజీలో ప్రత్యేక పరీక్షలో ఈవిషయం నిర్ణయింపబడును.

క్లాస్ (బి) లో చేరిన అభ్యర్థులకు మామూలు విద్యార్థులు యస్. యస్. యల్.సి. స్టాండర్డు వరకుకూడ వుండవలెను.ఎలాగైననూ యీ అర్హతఅభ్యర్థి సంగీతము, సంస్కృతులలో సుంచి ప్రావీణ్యమున్నయెడల సడలింపబడును.

వయస్సు :- మొదటి సం॥ చదివే అభ్యర్థుల వయస్సు 18-35 సం॥ మధ్య వుండవలెను. తన అభ్యర్థులకు వయోపరిమితి సడలింపు చూపబడును.

దరఖాస్తులు మామూలు మరియు సాంకేతిక విద్యావివరములు తెలుపుచున్న సర్టిఫికేటు మరియు నడుపబడే సర్టిఫికేట్లతో కాలేజి ప్రిన్సిపాలుగారికి 30-6-62 గాని అంతకుముందుగాగాని చేరవలెను.

మోరీశ సుబ్రహ్మణ్య అయ్యర్, ప్రిన్సిపాల్, సెంట్రల్ కాలేజ్ ఆఫ్ కల్చరల్ మ్యూజిక్, మద్రాసు-28.

రాష్ట్ర వార్తలు

ఎకరాకు 5360 బోనుల ధాన్యం

తాటిపాకి రైతుకు బహుమతి

రాజోలు, మే 15: రాజోలు పంచాయతి సమితి ప్రాంతములో 1960-61 సంవత్సరంలో జరిపంట పోటీలో అధికపంటను పండించినందుకు తాటిపాక వాస్తవ్యులు శ్రీ బిక్కిన జంకట రత్నంగారికి వ్యవసాయ శాఖ వారు బహుమతి ఇచ్చారు. వీరు 1 ఎకరములో 5360 బోండ్ల ధాన్యము పండించారు. రాజోలు పంచాయతి సమితి అధ్యక్షులు శ్రీ మంగిన వేణుగోపాలబహుమతి ప్రదానోత్సవమునకు అధ్యక్షత వహించారు. పలువురు ప్రముఖులు సభ నలంకరించారు. రాజోలు వ్యవసాయశాఖాధికారి శ్రీ బి. వి. సూర్యనారాయణ కృతజ్ఞతాభివందనము లర్పించారు. (స్వ. వి.)

పాఠశాల నూతన భవనాల ప్రవేశోత్సవం

మార్కాపురం, మే 19: ఇద్దటికి 26 మైళ్ళలోని త్రిపురాంతకంలో జరిపబడ్డ ఉన్నతపాఠశాల నూతన భవనములకు కర్నూలుజిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ బద్దూరి సుబ్బారెడ్డి యీనెల 12వ తేదీ ప్రవేశోత్సవం జరిపారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ఎర్రగొండపాలెం పంచాయతీసమితి అధ్యక్షులు శ్రీ అన్నపురెడ్డి, బాలబోటిరెడ్డి అధ్యక్షతవహించారు.

మార్కాపురం కమిటీ తరఫున శ్రీ సుబ్బరామయ్య శ్రీ ఎం. సుబ్బారెడ్డి స్వాగతప్రశస్తిని సమర్పిస్తూ, యీ పాఠశాలకు అదనముగా కొన్ని వసతులు కల్పించవలసినదిగా కోరారు. మార్కాపురం సమితి అధ్యక్షులు శ్రీ జంకా రామిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వము, పరిషత్తువారూ మార్కాపురంతాలూకాకు ఆర్థిక దైన్యతను పోగొట్టవలసినదిగా కోరారు.

పరిషత్ అధ్యక్షులు శ్రీమద్దూరు సుబ్బారెడ్డి మాట్లాడుతూ కొత్తగా 20పాఠశాలలను ప్రారంభించే విషయం ఆలోచిస్తోవున్నదని, ఈ నూతన భవనములకు తోడుగా 2 గదులకు పరిశీలనము జరిపించవలసినదిగా అధికారులకు ఆదేశిస్తున్నానని చెప్పారు.

శ్రీయుతులు బాలబోటిరెడ్డి, ఈశ్వరయ్యగార్లు వందనసమర్పణ చేశారు. (స్వ. వి.)

వేదశాస్త్ర ప్రవర్తకసభ దశమ వార్షికోత్సవం

కొత్తపేట, మే 12: తూర్పు గోదావరి మండల వేదశాస్త్ర ప్రవర్తకసభ దశమ వార్షికోత్సవము యిక్కడి శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో యీనెల 9, 10 తేదీలలో జరిగినది. వారి కసభకు న్యాయవేదాన్త పారగ శ్రీ బులుసు అప్పన్నశాస్త్రి అధ్యక్షత వహించారు. జిల్లాలోని అయా గ్రామములనుండి వచ్చిన 35 మంది విద్యార్థులు వేద, స్మార్త, శ్రౌతములలో పరీక్షలనిచ్చి పారితోషికములు పొందారు. ఈ సభలో వేదశాస్త్ర, స్మార్తరక్షణా విశేషతనుగూర్చి సర్వశ్రీ జటావల్లభుల పురుషోత్తం, రామిశ్లి సూర్యప్రకాశశాస్త్రి, లంక నృసింహశాస్త్రి చిర్రావూరి అవంతిపద్మనాభశాస్త్రి, కడియాల సీతారామశాస్త్రి, బులుసు వేదలక్ష్మీనారాయణశాస్త్రిగార్లు ఉపన్యసించారు.

ముందుసంవత్సరమునకు ఈ క్రింది వారితో నూతన కార్యవర్గమును ఎన్నుకున్నారు. శ్రీయుతులు తాత కామేశ్వరశర్మ (అధ్యక్షులు), దొక్కా సుబ్బారావు (ఉపాధ్యక్షులు), చల్లా సుబ్రహ్మణ్యం (కోశాధికారి), ఎన్. అచ్యుతరామచంద్రమూర్తి, జేవరకొండ సుబ్రహ్మణ్య సూర్యనారాయణ(కార్యదర్శులు): అధ్యక్షులు అంగీకారముపైన 11 మంది కార్యనిర్వాహక సభ్యుల నెన్నుకుచుటకు ఏకగ్రీవంగా తీర్మానించారు. సభ జరిగిన రెండు రోజులు శ్రీ డెంగులూరి వీరభద్రం ఆతిథ్యమిచ్చారు.

అనంతపరంపంచాయతీబోర్డు అధ్యక్షుని ఎన్నిక

తెనాలి, మే 12: తెనాలి తాలూకా అనంతపరం పంచాయతీబోర్డు అధ్యక్షుని ఎన్నిక నిన్న జరిగినదనుమధ్యాహ్నం 2 గం. కు పంచాయతీబోర్డు భవనంలో ఈమని సమితి విస్తరణాధికారి శ్రీ చేకూరి పాపాలుగారి అధ్యక్షతనుజరిగినది. శ్రీ దొప్పలూడి వెంకటరత్నం గారి అకాలమరణం కారణంగా, వారి స్థానే వారి పోషకుడు శ్రీ కొప్పు లక్ష్మీ నారాయణగార్ని అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. (స్వ. వి.)

తెనాలి శాఖోద్యోగుల వార్షిక సభ

తెనాలి, మే 19: తెనాలిపాలాకాలు మూడవతరగతి ఉద్యోగుల యూనియన్ (తెనాలి బ్రాంచి) వార్షిక సభ యీనెల 6వ తేదీన శాలూకా మ్యూనిసిపాలిటీ పాఠశాల ఆవరణలో జరిగినది. శ్రీ పి. పురుషోత్తం డివిజనల్ సభకు ప్రారంభించారు. (సెక్రటరీ)

సిబ్బంది సమస్యలను సానుభూతితో పరిశీలిస్తామని, కార్యక్షమైన పనిచేయునంతా చేసామని పోస్టాఫీసుల సీనియర్ సూపరింటెండెంట్ (గుంటూరు) శ్రీ టి. ఇ. రామన్ వారూ యిచ్చారు. కార్యదర్శి శ్రీ కా. ఫ్రెడరిక్ నివేదికను చదివారు. శ్రీయుతులు రామయ్యారి (విజయవాడ), డి. సుబ్బారావు, పి. ఎస్. పి. మూర్తి రావు, టి. వరసింహారావు, పున్నయ్యగార్లు మాట్లాడారు. ఈ క్రిందివారితో నూతన కార్యవర్గం ఎన్నుకోబడింది:

సర్వశ్రీ ఎ. చక్రధర్ (అధ్యక్షులు), పి. అయ్యన్న, డి. గోపాలయ్య (ఉపాధ్యక్షులు), కె. ఫ్రెడరిక్ (కార్యదర్శి) జి. నాగేశ్వరరావు, వై. శ్రీరాములు (స. కా.) ఎన్. లక్ష్మీనారాయణ (కోశాధికారి), కె. వి. నరసింహారావు (స. కో.), ఎ. ఆర్. మోహని (ఆర్గనైజింగ్ సెక్రటరీ), మరో 15 మంది సభ్యులు.

శంకరజయంతి ఉత్సవాలు

చిలకలమరం, మే 17: జగద్గురు శ్రీ శంకరస్వామి జన్మదినోత్సవాలు ఈనెల 8వ తేదీనుండి 16 వరకు (ధీమరం కొటూకా) స్థానిక గీతా నిలయంలో స్వామి నారాయణ పండాలీవారి ఆధ్వర్యమున వైభవముగా జరిగినవి. ప్రతి నిత్యము అఖండ దీపారాధన, సహస్రనామార్చన, భజనలు పురాణము చెప్పడం జరిగినవి. ఏకాదశినాడు ఏకహారతి జరిగినది. భాషాకవిరత్నమణి శ్రీ బుద్ధరాజు రామరాజు శంకరవిజయము పురాణము చెప్పారు.

రాయదుర్గం

శ్రీ జగద్గురు శ్రీ ఆది శంకరాచార్య జయంతి మహోత్సవము రాయదుర్గం శ్రీ జంబులేశ్వరస్వామి ఆలయ మునందు 9 తేదీన శ్రీ శంకరమఠ భక్తమండలివారు వైభవముగా జరిపారు. సాయంత్రం శ్రీ ప్రసన్న వెంకటరమణస్వామి ఆలయమున ఆదిశంకరుల చరిత్రకథా కాలక్షేపము కీర్తనాలంకార శ్రీయస్ సీతారామశాస్త్రులవారిచే జరుపబడెను. సుబ్బారావుగారు వందన సమర్పణ గావించిరి. (స్వ. వి.)

కృతజ్ఞతా సమర్పణ

ఏలూరు, మే 16: ఇటీవల కొప్పవరి గ్రామంలో శ్రీ కలగల నాగభూషణం అస్వస్థతతన శ్రీ గొగ్రెపాటి వెంకట సుబ్బయ్య వ్రాసిన 'మధుర జీవనం' అనే కృతి శ్రీ వేమంట కనకరామ బ్రహ్మంకు సమర్పించబడినది. కృతి భర్తకు మాతృసమక్షం, చందన తాంబూలాలు సమర్పించబడినవి. శ్రీ సామవేదం జానకిరామశర్మ సభను ప్రారంభించారు. సర్వశ్రీ రామకృష్ణారెడ్డి, పి. వి. రత్నం, రంధి సోమరాజు, అచార్యులు, నందిగల సూర్యనారాయణ, బుడ్డపట్ల రామచంద్రరావు ప్రభృతులు కృతిని ప్రశంసిస్తూ మాట్లాడారు. కృతి సమర్పణోత్సవమును ఏర్పాటు చేసిన శ్రీ కలమాటి పద్మనాభం ఆహూతులకు విందు చేశారు. శ్రీ కలమాటి శ్రీమన్నారాయణ కృతి కర్తకు, కృతి భర్తకు నూతన వస్త్రములను బహూకరించారు.

వివాహము

బందరు, మే 17: జాతీయ జర్నలిస్టులసంఘ కార్యదర్శి, శ్రీ జామరాజు పట్టాభిరామారావు పెద్దకుమార్తె చి॥ చంద్రశేఖర రావుకు, చి. సౌ. సరళాదేవితో (శ్రీ పాటిబండ వెంకట సుబ్బారావు ప్రధానపుత్రిక) నేటి తెల్లవారుజామున ఇక్కడ వివాహము జరిగినది. అనేకమంది అధికార, అనధికార ప్రముఖులు హాజరై వధూవరులు వాత్సల్యదించారు.

* * *

అమలాపురం, మే 18: శ్రీ కూచిమంచి వెంకటరత్నం (అడ్వొకేటు) దత్తపుత్రిక చి॥ సౌ॥ సుబ్బలక్ష్మికి, శ్రీ గోపాలకృష్ణ (డి.సి.టి.ఓ ఏలూరు) పేరూరుకు చి॥ బాలేపు గంగరాజుకు నిన్న రాత్రి వివాహం జరిగినది.

శ్రీ పాలేపు గోపాలకృష్ణ (డి. సి. టి. ఓ) రెండవ కుమార్తె చి॥ సౌ॥ సుబ్బలక్ష్మికి, చి॥ కా. ఎస్. సుబ్రహ్మణ్యంకు వివాహం జరిగింది. (స్వ. వి.)

బరంపురంలో వైద్యకళాశాల

ఈ ఏడాది జులైనుంచి ప్రారంభానికి ఏర్పాటు

బరంపురం, మే 14: ఒరిస్సా రాష్ట్రంలో మూడవ వైద్యకళాశాల బరంపురంలో 1962 జులై నుంచి ప్రారంభం కానున్నదని తెలుస్తున్నది. జిల్లా సివిల్ సర్జన్ ఆఫీసులో కళాశాల ఏర్పాటుకు అవసరమైన సదుపాయాలు చురుకుగా చేస్తున్నారు. కళాశాల, ఆసుపత్రి భవనాల నిర్మాణాలు కూడా త్వరలోనే ప్రారంభించనున్నారని తెలుస్తున్నది. బరంపురం వైద్యకళాశాలకుగాను కొందిటి సంవత్సరం మే 40 మంది విద్యార్థులను తాత్కాలికంగా కటక్ వైద్యకళాశాలలో చేర్చుకున్నారు. (స్వ. వి.)

తూ. గో. జిల్లా చేనేత పారిశ్రామిక సమావేశం

రాజమండ్రి, మే 18: తూర్పు గోదావరిజిల్లా చేనేత పారిశ్రామిక కార్యకర్తలు యీ నెల 10 తేదీ సాయంకాలము శ్రీ రామలింగేశ్వరి ఆలయంలో శ్రీ ఇనమూరి వీరభద్రరావు అధ్యక్షతను సమావేశమైనారు. చేనేత కృతివారు యిటీవల చాలా దీనపరిస్థితిలోకి దిగజారారనీ, నూలుధర అరువులూ పుంచుటకూ, సుంకము విధింపు రద్దు చెయించుటకూ ఆంధ్ర చేనేత కాంగ్రెసు కృషి చేయుచున్నదనీ, యిటి పాధించుటకు తీవ్ర ఆందోళన అవసరమనీ, శ్రీ వీరభద్రరావు వెల్లడించారు. రాజమండ్రిలో విస్తృతం చేయవలసిన సమస్యలు కొన్ని మిత్రులకు గు॥ 56 లక్షలు కావలసివుంటుందనీ చేనేత పారిశ్రామికులంతా యిందులో విరివిగా పాల్గొని త్వరలో మిల్లు పెట్టవలసినదిగా కోరారు.

నూలుధరలూ, సరఫరా సమస్యలపై జిల్లా కలెక్టరుగారికి రాయబారంగా వెళ్లుటకు శ్రీయుతులు కొత్త వెంకటరత్నం, అల్లిక సుబ్బన్న, అల్లిక చినవీరభద్రం, ఇనమూరి వెంకట్రాజు గార్లతో ఒక సంఘాన్ని ఎన్నుకున్నారు.

శ్రీ అల్లిక సుబ్బన్న వందన సమర్పణతో సభ ముగిసిం. (స్వ. వి.)

విజయనగరం లయన్స్ క్లబ్

విజయనగరం, మే 17: ఇక్కడ నిలించిన లయన్స్ క్లబ్‌కు ఈ నెల 10 వ తేదీన మెహరోనిక్ లాడ్జిలో డాక్టర్ ఎన్. చారీ అధ్యక్షతన ప్రారంభోత్సవం జరిగినది. డా. ఎన్. చారి అధ్యక్షోపన్యాసమిస్తూ సర్వీసు కబ్బల అవసరాన్ని పొర్కొన్నారు. శ్రీయుతులు డా. పి. నరసింహారావు, డా. టి. ఆర్. శేషగిరిరావు, కె. సీతారామస్వామి లయన్స్ క్లబ్ కార్యకలాపాలను గురించి ప్రసంగించారు. క్రిందివారితో కార్యవర్గము ఎన్నుకోబడినది:

శ్రీయుతులు సి. ఎస్. ప్రకాశరావు (అధ్యక్షులు), యు. రఘురామ్ (ఉపాధ్యక్షులు), పి. సుబ్బారావు, ఎస్. నారాయణరావు (ద్వితీయ, తృతీయ ఉపాధ్యక్షులు), సి. వి. రామకృష్ణరావు (కార్యదర్శి), జి. ఎం. రావు (స. కా.), వి. గోపాలరావు (కోశాధికారి), మరో 6 మంది కార్యకర్తలు. శ్రీ యు. రఘురామ్ వందన సమర్పణ చేశారు.

మహమ్మద్ జీవితంపై చలనచిత్రం

నిరసనగా అమెరికన్ కాన్సులేట్‌పై పాకిస్తానీల దాడి

పరిపాలకసంఘాల అధికారాలు

కొత్తబిల్లు తీసుకరావాలని మంత్రి శ్రీ ఆలవాటి

అనకాపల్లి, మే 15: ప్రస్తుతమునిసిపలు బిల్లు 1920లో వచ్చిందనీ, ఈనాటి ప్రజాస్వామ్య సిద్ధాంతాలకిల్యా కొత్త బిల్లు తీసుకురావాలనీ, అంతవరకు పురపాలకసంఘంవారు ఉన్న స్వల్పఅధికారాలతో సక్రమంగా పనిచేయాలని మున్సిపల్ పరిపాలనాశాఖ మంత్రి శ్రీ ఆలవాటి వెంకట్రామయ్య స్థానిక పురపాలకసంఘంవారు జరిపిన వీర సన్మానానికి సమాధానమిస్తూ చెప్పారు.

వ్యక్తిగతదృష్టితో ఒకరికి ఎక్కువ పన్ను, ఒకరికి తక్కువపన్ను విధించడం పట్టణపరిపాలనా రాలు జరిగితే ప్రభుత్వ జోక్యం తిప్పనిసరి అవుతున్నదని మంత్రి అన్నారు.

శ్రీ దాడి బోగలింగం మంత్రికి సన్మాన పత్రం సమర్పించారు. శ్రీ కె. పరిదేశి నాయుడు వందనసమర్పణతో సభ ముగిసింది.

రేటుపేయర్ల విజ్ఞప్తి

రమణారి బంగళాలో రేటుపేయర్ల సంఘంవారితరఫున మంత్రికి విజ్ఞాపన పత్రమును సమర్పిస్తూ ఉప్పల సన్యాసి శెట్టి, కార్యదర్శి శ్రీ జి. రంగారావు గార్లు ఇటీవల జనరల్ రివిజన్ పేరుతో పురపాలక సంఘంవారు అక్రమంగా విధించిన పన్నులనుగూర్చి విన్నవించారు.

లక్కదీవులకు కొబ్బరి పరిశోధనా కేంద్రం

ఎర్నాకులం, మే 19: లక్క దీవి, అమినిదీవి, మినికాయ్ దీవులజట్టు కేంద్రపాలిత ప్రాంతానికి ప్రాంతీయ నారికేళ పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటు చేయవలసిందిగా భారత కేంద్ర వారికేళ సమితి కార్యదర్శి డా॥ పి. వి. గ్రామరీ కేంద్ర ప్రభుత్వానికి సూచించారు.

వారు అదనపు కొబ్బరి పంటకుగల సౌకర్యములను, అభివృద్ధికాలను పరిశీలించి భారత ప్రభుత్వానికి విపులక సమర్పించారు.

ప్రస్తుతం ఈ మూడు దీవుల్లో 6000 ఎకరాల భూమిపై కొబ్బరి పండించబడుతున్నది. ఇటివలి ప్రధాన పంట కొబ్బరి. ఇతరకేళి ప్రాంతాలకు, ఈ దీవులకు మధ్య నేల, తీవ్ర స్థితిగతుల్లో ఎంతో వ్యత్యాసమున్నది.

కొబ్బరి పెంపకానికి ఈ దీవులపై మేలిమి రకపు విత్తనాల తోటను చేసే అవకాశాలను కూడా కార్యదర్శి పరిశీలించారు.

రావల్పిండి, మే 19: ప్రపంచ మహమ్మద్ జీవితంపై 'ఇస్లాం' అనే కథా వారు చలనచిత్రం తీసినందులకు నిరసనగా విదేశీ రాయబారుల, కన్సుల్ కార్యాలయాలముందు ప్రజలు ప్రదర్శనలు జరుపకుండుటకు పాకిస్తాన్ ప్రభుత్వము హెచ్చరించింది.

గతరాత్రి పెషావర్‌లో అమెరికా కన్సుల్ కార్యాలయం ముందు ప్రజలు నిరసన ప్రదర్శనలు జరిపినట్లు ప్రభుత్వము పైవిధంగా హెచ్చరించింది.

ప్రదర్శకులు కన్సుల్ కార్యాలయంపై దాడిచేశారని, పట్టణంలోని ఒక హోటల్‌లో బసచేస్తున్న ఒక విద్యార్థి ప్రతినిధినని పటుకొని కొట్టారని అధికారవర్గాలవల్ల తెలుస్తున్నది. ఇలాంటి అవసర సంఘటనలు జరిగినందుకు పాకిస్తాన్ జేకేయాంగ మంత్రిత్వశాఖ విచారాన్ని ప్రకటించింది.

మద్యనిషేధం అధికారాలు

పోలీసుశాఖనుంచి తప్పించాలని ఒరిస్సాప్రభుత్వ నిర్ణయం

(స్వ. యి. విలేఖరి)

భువనేశ్వర్, మే 18: కొరాపుట్ జిల్లాలో మద్యపాననిషేధాన్ని అమలు జరిపే అధికారాలను పోలీసుశాఖనుండి ఉపసంహరించుకు నేందుకు ఒరిస్సా ప్రభుత్వము నిర్ణయించింది.

ఒరిస్సాప్రభుత్వము మద్యనిషేధాన్ని పోలీసుశాఖద్వారా నెరవేర్చుటపై గా ప్రయోగాత్మకంగా అమలు జరిపించనిమిలా పై నిర్ణయానికొచ్చింది. మద్య నిషేధ అమలు బాధ్యతలు తమనుండి తొలగించవద్దని పోలీసు అధికారులు కూడా సిఫార్సు చేశారని అధికారవర్గాలవారు చెప్పారు.

మాజీముఖ్యమంత్రి శ్రీ పట్టాభి చౌదరి యిటీవల మద్యనిషేధ అమలు నుగురించి సమీక్షించి అభిప్రాయపడినట్లు ప్రభుత్వంపై నిర్ణయం చేసినవి రాజకీయ వర్గాలవారు చెబుతున్నారు.

ఇటీవల పంచాయతీరాజ్ సమ్మేళనములో మాట్లాడుతూ, మద్యపాన అలవాటును తిప్పనిసరిగా విడిచిపెట్టుటు ప్రజలను తప్పిడి చేయడంకన్నా, మద్యపానమువల్ల కలిగే కష్టనష్టాలను గూర్చి వివరించి, తెలియచెప్పేయడమే బాగుంటుందని శ్రీ చౌదరి అన్నారు.

ఎక్సైజు రివిన్యూలో కూడా భాగం అవసరిలేకుండా అధికారులకు, సారాకాచేవారికి పోలీసులనికూడా త్రి చౌదరి అభిప్రాయపడ్డారు.

మరొక యుద్ధంపై స్టాలిన్ మక్కువ

డిజిలాస్ గ్రంథం వెల్లడించిన కొత్త విషయాలు

న్యూయార్క్, మే 18: 1960-65 వ సంవత్సరాలలో మరొక మహాసంగ్రామం జరుగుతుందనీ, అప్పుడు తన నేతలు పశ్చిమ ఐరోపాను తమ ఆధీనంలోకి తెచ్చుకుంటారనీ యుగోస్లావ్ మాజీ ప్రధాని శ్రీ॥ మిలోవన్ డిజిలాస్ తాను వ్రాసిన 'స్టాలిన్‌తో సంభాషణలు' అనే గ్రంథంలో వెల్లడించారు.

ఈ గ్రంథాన్ని శ్రీ జిలాస్ ప్రముఖ బ్రిటిష్ కార్మిక నాయకుడు శ్రీ॥ బేవాన్ స్మృతికి అంకితం చేశారు. గ్రంథం వచ్చే వారం విడుదల కానుంది.

1948 లో తాను స్టాలిన్‌ను కలుసుకున్నప్పుడు జర్మనీ శాశ్వతంగా విభక్తంగానే ఉండిపోవాలనే అభిప్రాయాన్ని వెల్లడించినట్లు శ్రీ డిజిలాస్ ఈ గ్రంథంలో వెల్లడించారు.

స్టాలిన్ ప్రపంచచరిత్రలో కనీ వినీ ఎరుగనంతటి మహాదుష్టుడనీ, తన పేరు మీద తన ఆదేశాలక్రింద లక్షలాది ప్రజలు సర్వనాశనమైనా, తన కర్తవ్యంపన్నిహీరులుగా ఉన్నవారే నేరస్థులుగా పరిగణింపబడి హత్య చేయబడినా కూడా అతడి హృదయానికి ఈ పరిణామాలు బాధకలుగలేదని శ్రీ డిజిలాస్ ఈ గ్రంథంలో వివరించారు.

ప్రభుత్వ రహస్యాలు వెల్లడించాడనే నేరంపై గ్రంథకర్త శ్రీ డిజిలాస్ ప్రస్తుతం కారాగృహంలో ఉన్నారు.

బొంబాయి హోటళ్ల సమ్మె విరమణ

బొంబాయి, మే 19: బొంబాయి పట్టణంలో గత మూడురోజులుగా మూసివేయబడ్డ 9000 హోటళ్లు నేడు తిరిగి యథాప్రకారం పనిచేయటం ప్రారంభించాయి.

వేతనాల వృద్ధి తదితర సౌకర్యాలను కోరుతూ హోటళ్ల పనివారలు సమ్మె చేయగా యాజమానులు హోటళ్లను మూసివేశారు. ముఖ్యమంత్రి శ్రీ వసంత్ నాయక్, తమ ఆధ్వర్యంలో పోలీసు కమిషనర్ హోటళ్ల యాజమానులతో సమావేశము సమ్మెను విరమింపచేశారు. నిన్న సమావేశాన్ని బహిష్కరించిన యాజమానులు యీ నిర్ణయాన్ని తీసుకున్నారు.

వెనుకబడిన తరగతులు

అఖిలభారతజాతీయతాయారు చేసే 'ఉద్దేశ్యంలేదు' :- దాతార్

న్యూఢిల్లీ, మే 18: 'వెనుకబడిన త

ఇండోనీసియా ఆర్థిక దుస్థితి

ఉత్పత్తి, ఎగుమతుల అభివృద్ధికి చర్యలు: శ్రీ సుకర్నో ఉత్తర్వు

జకార్తా, మే 19: దిగజారిపోతున్న ఇండోనీషియా ఆర్థిక పరిస్థితిని పరిచూసేందుకై దేశంలో ఉత్పత్తి ఎగుమతులను అభివృద్ధిపరచేందుకు అధ్యక్షుడు శ్రీ సుకర్నో నేడు ఉత్తర్వు జారీచేశారు.

పశ్చిమ ఇరియన్ విమోచన పోరాటోద్యమాన్ని పటిష్టం చేసేందుకు ఈ ఆర్థిక చర్యలు ఉద్దేశించబడినవని, ప్రజలంతా ఏటి విషయంలో అప్రమత్తులై తీవ్రచైతన్యముతో కృషి చేయాలని శ్రీ సుకర్నో ప్రకటించారు కూడా.

వర్తమాన సంవత్సరంలో ముఖ్యమైన అభివృద్ధి ప్రాజెక్టుల అమలుకయ్యే ఖర్చులకుగాను 2211 కోట్ల 50 లక్షల రూపాయలు గరిష్ఠ మొత్తముగా అధ్యక్షుడు శ్రీ సుకర్నో కేటాయించారు. ఉత్పత్తికి, ఎగుమతులకు ముఖ్యావసరములైన వస్తువులమీదే దిగుమతి చేసుకోవాలని సుకర్నో ఉత్తర్వు చేశారు

ఇండోనీషియా సమాచార శాఖ మంత్రి శ్రీ మహమ్మద్ యామిన పత్రికా విలేఖరుల సమావేశంలో శ్రీ సుకర్నో తీసుకున్న ఆర్థిక చర్యలను వెల్లడించారు.

బియ్యం రవాణాపై జోనల్ నిర్బంధాలు

త్వరలోరద్దు:పాటిల్ ప్రకటన

బొంబాయి, మే 18 : బియ్యపు రవాణాపై ప్రస్తుతంఉన్న జోనల్ నిర్బంధాలను వీలైనంత త్వరలో తొలగించాలని కేంద్ర ఆహారశాఖ ఆతురత చెందుతున్నదని కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడిక్కడ వెల్లడించారు.

ఈ లక్ష్యసాధనలో ప్రథమ చర్యగా ముడిబియ్యం, లేక తెల్లపు రకం బియ్యంపై నిర్బంధాల తొలగించాలని తాము సూచించ ఉన్నామనీ, అయితే యింధనవల్ల మంచి బియ్యాన్ని ఈ రకపు బియ్యంలో కలిపి రవాణాచేసి అవకాశం ఉంటుందని చెప్పినందువల్ల తమ అభిప్రాయాన్ని మార్చుకోవలసి వచ్చిందనీ శ్రీ పాటిల్ అన్నారు.

ఏమైనా ప్రస్తుత జోనల్ నిర్బంధాలన్నిటినీ వీలైనంత త్వరలో తొలగించాలని ప్రభుత్వం నిశ్చయించిందని ఆయన అన్నారు.

హైదరాబాద్ కార్పొరేషన్

కుంభదర్శకంగా వుండాలని మంత్రి సలహా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 20: జిల్లాలోని నగరాలలో ఒకటైన ఆంధ్రరాజధాని నగరపాలనకు కార్పొరేషన్ ఉద్యోగులు మూలస్తంభాలులాంటివారనీ, పరిపాలన సమర్థవంతముగా వుండటానికి, బాధ్యత గలిగిన కార్పొరేషన్‌లాంటి సంస్థల నిర్వహణకు నీతి నిజాయితీగల వ్యక్తులు అవసరమనీ, కార్పొరేషన్ రాష్ట్రములో పురపరిపాలనకు ఆదర్శప్రాయముగా వుండాలనీ స్థానిక స్వపరిపాలనాశాఖామంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య చెప్పారు.

[illegible] సమావేశంలో [illegible] పట్టణ పాలనాధికారి శ్రీ వి. జి. వీరేశము, కమిషనర్ యం. లోగనాథం, లిదిలిత ఉద్యోగులు హాజరయ్యారు.

ప్రారంభములో కమిషనర్ శ్రీ లోగనాథము కార్పొరేషన్ సాధించిన అభివృద్ధిని సమీక్షించారు.

"ఇంకా వృద్ధిఅయ్యే అవకాశములూ ప్రస్తుతము కార్పొరేషన్ విస్తీర్ణము 100 చదరపు మైళ్లుగా వుంది. కనుక నీ అభివృద్ధి అవుతూ వున్న నగరపాలకు సౌకర్యాలు కల్పించుటకు కార్పొరేషన్‌కు ఎక్కువ ధనము కావాలి. పరిపాలనను చక్కబరచుటకు అధ్యక్షుల సహకారముతో జయప్రదముగా కాగలదని ఆశిస్తున్నాను" అని చెప్పారు.

స్థానికపాలన మంత్రి మాట్లాడుతూ బొంబాయి, మద్రాస్, పూనాలలో నీళ్లపై ఇక్కట్లు పన్నులు తక్కువగా ఆశిస్తాయనీ, పన్నుల విధానమును పరిశీలించి ఆదాయాన్ని పెంచేమార్గము లాలోచించాలని చెప్పారు. ఈ విషయమై కార్పొరేషన్ సభ్యులు శ్రద్ధవహించుదురని ఆశిస్తున్నామన్నారు.

ఉద్యోగుల బదిలీగూర్చి చెప్పుతూ సమర్థులైనవారినీ కనుక వినియోగించుకోవలసివచ్చినప్పుడు భాషాసమస్య అడ్డురాకూడదని అన్నారు.

రహదారిశాఖ ఉద్యోగుల సమ్మెనోటీసు

హైదరాబాదు, మే 20: తమ కోర్కెలను 28వ తేదీలోగా నెరవేర్చకపోతే ఆ తేదీనుండి సమ్మెచేయనున్నట్లు రహదారిశాఖ ఉద్యోగుల సమితి పి. డబ్ల్యు. డి. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుకు తెలియజేశారు.

వేతనసంఘం సిఫార్సులను అమలుజరపాలని, గాంగ్ కూలీలను తగించరాదని, డ్రైవర్ల నీతిని చక్కబరచాలని కోర్కెలను కోరుతున్నారు.

వాతావరణం

మద్రాసు, మే 20: ఆగ్నేయ మధ్యప్రదేశములో నిన్న ఏర్పడిన వాయుగుండము ఇవాళ ఉదయం హోసపర్ దగ్గర కేంద్రీకరించివుంది. వర్షపాతము మద్రాసు రాష్ట్రములోను, కోస్తా ఆంధ్రప్రదేశ్‌లోను పెరుగుగా వుంది. రాయలసీమ, తెలంగాణాలలో వాతావరణం పొడిగావుంది.

మద్రాసులో కొద్దిచినుకులుపడుతూ ఆకాశము మేఘావృతముగా వుంటుంది.

వాయుగుండము ఉత్తరం-వాయవ్యదిశగా కదలవచ్చును. తత్ఫలితముగా 22 ఉదయంలోగా మద్రాసు రాష్ట్రములో ఒక మోస్తరుగనుంచి భారీగాను, తెలంగాణా, కోస్తా ఆంధ్రప్రదేశ్‌లో ఒక మోస్తరుగా వర్షించవచ్చును.

పరిపైరు అభివృద్ధి

వ్యవసాయ పరిశోధనా సంఘం పరిశీలన

హైదరాబాదు, మే 20: భారత వ్యవసాయ పరిశోధనామండలి తాలూకు బియ్యం సంఘం తెదిలర ఉపసంఘాలు 21 నుండి 25 వ తేదీవరకు ఇక్కడ సమావేశ మవుతున్నాయి.

ఈ సమావేశాలలో వరికాల అభివృద్ధినిగూర్చి చర్చిస్తారు. విస్తరణ కార్యకర్తలు అనుసరించదగు పరిశోధనా ఫలితాల అమలుగురించి నమూనా పథకాలు అమలు జరుపవలసిన ప్రాంతాలు గురించి కూడా చర్చిస్తారు.

స్వచ్ఛందతైలాలయాల విద్యార్థుల ఆందోళన

42 మంది అరెస్టు

లిస్బన్, మే 18: పోర్చుగీసు పోలీసులు నేడు కొయింబ్రా విశ్వవిద్యాలయ విద్యార్థిసంఘ భవనంలో ప్రవేశించి 42 మంది విద్యార్థులను అరెస్టు చేశారు. వీరిలో నలుగురు ఆడపిల్లలు.

గతరాత్రి ఒక విద్యార్థి సభను పోలీసులు భగ్నంచేసిన తరువాత దాదాపు 150 మంది కొయింబ్రావిశ్వ విద్యాలయ విద్యార్థులు విద్యార్థి సంఘ భవనంలో తిలదాచుకోగా నేటి ఉదయం పోలీసులు ఆ భవనంలో ప్రవేశించి అరెస్టులుచేశారు.

ఈ సంఘటన అనంతరం పోలీసులు లిస్బన్, కొయింబ్రా విశ్వవిద్యాలయ ప్రాంగణాలను కాపలా కాస్తున్నారు.

విశ్వవిద్యాలయాలలో విద్యార్థులకు ఎక్కువ స్వేచ్ఛవుండాలని గతిలేందు నెలలుగా విద్యార్థులు ఆందోళన జరుపుతున్నారు.



తాడికొండలో "జోర్దా రక" శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవ సభలో అసీనులైన ప్రముఖులు. (ఎడమనుంచికుడికి) శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, రాష్ట్రన్యాయ, సమాచారశాఖల మంత్రి గౌ॥ శ్రీ పి. వి. నరసింహారావు, రాష్ట్రప్రజాపార్టీ నాయకులు శ్రీ తెన్నేటి విశ్వనాథం, శ్రీ పి. వి. ఆర్. శర్మ (హైదరాబాద్ ఆంధ్రపత్రిక ప్రతినిధి) శ్రీ చేబోలు హనుమయ్య (శాసనసభ్యులు).

ఫొటోలు తీసేందుకు నేపాలు దాటి చైనావారి రాక

సరిహద్దులో వున్న బీహార్ పట్టణం 'జొగ్బనీ'లో సంఘటన

జొగ్బని (బీహార్), మే 20:

ఈ నెల 10 వ తేదీన భారత-నేపాల్ సరిహద్దున, భారత భూభాగంలోని సరిహద్దు పట్టణమైన 'జొగ్బనీ' రైలుస్టేషన్‌ను కొంతమంది చైనీయులు ఫోటోలు తీసుకున్నారని ప్రముఖ నేపాల్ కాంగ్రెసు నాయకుడు శ్రీ సురేంద్ర ఉపాధ్యాయ గత శుక్రవారం ఇక్కడ ప్రకటించారు.

జొగ్బనీ పట్టణాన్ని కూడా చైనీయులు ఫొటోతీస్తుండగా చూచామని శ్రీ సురేంద్ర చెప్పారు.

'978-ఒ. బి. జి.' నెంబరుకల జీపులో ఐదారుగురు చైనీయులు బిరాట్ నగర్ నుండి భారత-నేపాల్ సరిహద్దులోని 'రాణి-ఫోటి-ధన్సర్'కు వచ్చారని, భారతి భూభాగములో అక్రమంగా ప్రవేశించి వాళ్లు జొగ్బనీని ఫొటోలు తీస్తుండగా, స్థానిక ప్రజలు ఆక్షేపించగా, వెంటనే చైనీయులు అక్కడినుండి వెళ్లిపోయి బిరాట్ నగర్ జాట్ మిల్లు వెనుకవైపుద్వారం దగ్గరినుండి జొగ్బనీ రైలుస్టేషన్‌ను ఫోటోలు తీశారని శ్రీ సురేంద్ర ఉపాధ్యాయ చెప్పారు.

శ్రీ సురేంద్ర ఉపాధ్యాయ రద్దయిన నేపాల్ పార్లమెంటు సభ్యుడు.

చికడ్‌పల్లిలో యూనానీ కేంద్రం

త్వరలో ఏర్పాటుకు నగర పాలకసంఘ నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 20: చికడ్‌పల్లి, అశోక్‌నగర్, యింకా ఆ పరిసర, ప్రాంతాలవారికి వైద్యసహాయం ఏర్పాటు చేయటానికిగాను హైదరాబాద్ నగర పాలకసంఘం త్వరలో ఒక యూనానీ వైద్యశాలను ప్రారంభిస్తుంది.

దీనికోసం నగరపాలకసంఘతాలూకు సర్వసభ్య మండలి రు 28400 అవృతి వ్యయాన్ని రు 3 వేలు (ఇంటి అద్దెతో సహా) అనావృత వ్యయాన్ని నిరుడు మంజూరుచేసింది.

ఈ యూనానీ చికిత్సాకేంద్రాన్ని చికడ్‌పల్లిలో ఏర్పాటు చేయాలని ఆరోగ్య విషయాలను చూచే సంఘం నిర్ణయించింది.

ఉచిత సెకండరీ విద్యా బోధన సౌకర్యం

రు 2400 లోపు ఆదాయం వారి పిల్లలకు వర్తింపు: మైసూరు ప్రభుత్వ ఆలోచన

బెంగుళూరు, మే 19 : స్కూలు టీచర్లు, వారిపై ఆధారపడి వుండే వాళ్ళ కష్టాలను తొలగించేదృష్ట్యా, జాతీయ ఉపాధ్యాయ సంక్షేమసంస్థ స్థాపనలో పాలొన్ని, ఆసంస్థకు ఆర్థిక సహాయము చేయుటకు మైసూరు ప్రభుత్వము నిర్ణయించుకున్నదని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ ఎస్. ఆర్. కాంతి నేడిక్కడ ప్రకటించారు.

మైసూరు విద్యావిషయిక మహాసభ ముగింపు సమావేశంలో ప్రసంగిస్తూ యీపథకమును కేంద్రప్రభుత్వము ఖరారుచేయడానికై రాష్ట్రప్రభుత్వము వేచివున్నదని శ్రీ కాంతి చెప్పారు.

ఆయన యింకా యిలా అన్నారు: ఉచిత సెకండరీ విద్యాబోధనను రు 2400 లోపు వార్షికఆదాయంకల వారి పిల్లలకు విస్తృతపరిచే విషయాన్ని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. (ప్రస్తుతము రు 1200 ఆదాయంకలవారి పిల్లలకే ఉచితంగా సెకండరీ విద్య బోధింపబడుతున్నది). ఇది అమలు జరిగినప్పుడు 87 శాతం విద్యార్థులకు ఉచితంగా సెకండరీ విద్యాబోధన జరుగుతుంది.

మాధ్యమిక పాఠశాలలకు ఉదారంగా సహాయ గ్రాంటులు యివ్వడం-ప్రభుత్వం తీసుకున్న మరొక చర్య.

ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షయిచ్చిన ప్రాథమిక పాఠశాలాపాధ్యాయులకు ఎసుపభి ఎన్నికల్లో ఓటుచేసేహక్కును కల్పించేదృష్ట్యా, ప్రాథమికోపాధ్యాయ సమాఖ్య కోరిన ఓటుహక్కు విషయమై ఎన్నికల సంఘంతో సంప్రతించ వలసిందిగా ఎన్నికప్రధానాధికారినికోరారు.

బాలికల విద్యను ప్రోత్సహించే దృష్ట్యా, గ్రామాలకు పోయి పనిచేయదలచిన ఉపాధ్యాయులకు మంచి పదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వము యత్నిస్తున్నది. పల్లెలలో పనిచేసేందుకు యిష్టపడే ఉపాధ్యాయులకు ట్రయినింగ్ కాలములో నెలకు రు 40 స్టయిఫండు యివ్వబడుతుంది. చదువు ఆపుకొన్న స్త్రీలు కొన్ని నిబంధనలకు లోబడి ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షకు హైదరాబాదులో హాజరయ్యారు.

రష్యాకు సాయుధ దళాల ఆవశ్యకత

మాస్కో, మే 20 : సోవియెట్ రష్యాకు అణ్వస్త్రాలు, దాడి చేయగల విమానాలు వున్నా దేశరక్షణకు సైన్యాలు కూడా అవసరమని రక్షణమంత్రి మార్షల్ మలినోవిస్కీ "ఘాట్" పత్రికలో వ్రాసిన వ్యాసంలో చేర్కొన్నారు.

సోవియెట్ సాయుధ దళాల పటిమను కీర్తిస్తూ యుద్ధమే ప్రారంభమైతే అమెరికాలోని ఏ కేంద్రమూ నామరూపాలతో నిలవబోదన్నారు.

లావోస్ ప్రభుత్వం

సౌవన్నఫౌమా విశ్వాసం

కలకత్తా మే 20: లావోస్‌లో త్వరలోనే ప్రభుత్వం ఏర్పాటు చెయ్యగలవనే ఆశాభావాన్ని తటస్థ విధాన వర్గ నాయకుడు సౌవన్నఫౌమా రాకుమారుడు నేడిక్కడ పేర్కొన్నారు.

లండన్‌నుంచిలావోస్‌కు తిరిగివెడుతూ దోవలో నేటి వుదయం డిస్ డిమ్ విమానాశ్రయం చేరిన శ్రీ సౌవన్నఫౌమా విలేఖరులతో ముచ్చటిస్తూ వీలైనంత త్వరలో లావోస్ రాజును కలుసుకొని ప్రస్తుత ప్రతిష్టంభనను తొలగించేందుకు కృషి సల్పగలన్నారు.

తాయ్‌లండ్‌లో అమెరికా తన సైనాలు దించడం లావోస్‌కు ప్రమాదకరం కాకపోయినా అమెరికా అట్టి నిర్ణయం చెయ్యడం విచారకరమన్నారు.

భారతీయులోనిఅగ్యతితనకల అంతర్జాతీయ యుద్ధ విరమణ సంఘం శాంతి పాలనకు సంతృప్తికరంగా పని చేస్తున్నదన్నారు.

లావోస్‌లో ప్రస్తుతం పరిస్థితి విషమంగా లేకపోయినా రాజీ సదరక పోతే మరుక ప్రమాదం పెరగవచ్చునని హెచ్చరించారు.

లావోస్‌లో రాజీ సూచనలు: రష్యా, అమెరికా ఆశాభావం

వాషింగ్టన్, మే 20: లావోస్ సమస్య శాంతియుత పరిష్కారావకాశాలు పెరిగినట్లు నిన్న నిక్కడ భావించారు. లావోస్ పరిస్థితిలో తీవ్రత తగ్గినట్లు మాస్కోలోని పాశ్చాత్యదౌత్య ప్రతినిధులు భావించినట్లు వార్త అందింది.

ఉత్తర లావోస్‌లోని నాంభాను నామపట్టు పశేట్ లావోస్ దళాలు ఓ వారంక్రితం ఆక్రమించుకొన్న మీదట ఇప్పుడగ్గ సంఘర్షణలేవీ జరగకపోవడం ఆశాజనకమైన విషయంగా సోవియెట్, అమెరికా రాజధానులలో అభిప్రాయ పడుతున్నారు.

లావోస్‌లో సంకీర్ణప్రభుత్వ నిర్మాణంపై రాకుమార్తలయం మధ్య సంభాషణలు జరపడం లేదనే అనుకొంటున్నారు.

లావోస్‌లో తటస్థ ప్రభుత్వ నిర్మాణమే సోవియెట్ రష్యా అభిమతమని మాస్కోలోని పాశ్చాత్యవర్గాలు అభిప్రాయ పడుతున్నవి.

థాయ్‌లండ్, దక్షిణ వియత్‌నామ్‌లలోని అమెరికా సేనాని జనరల్ పాల్ హార్కిన్స్ లావోస్ సరిహద్దులో థాయ్‌లండ్ సరిహద్దున వుంచబడిన అమెరికా నావికాదళాలను తనిఖీ చేశారు.

హోమ్-సౌవన్నా చర్చ

లండన్, మే 19 : లావోస్ తటస్థ విధానవర్గ నాయకుడు సౌవన్నాఫౌమా తనదేశ పరిస్థితిపై బ్రిటిష్ విదేశాంగ మంత్రి లార్డ్ హోమ్‌తో దాదాపు గంటసేపు సంభాషించారు.

లావోస్ సమస్యా పరిష్కారార్థం రూపొందించ వచ్చునని చెప్పినట్లు లార్డ్ హోమ్ పునరుద్ఘాటించారని తెలుస్తున్నది.

శ్రీ సౌవన్నా నేడే యిక్కడనుంచి లావోస్‌కు బయలుదేరి వెళ్ళారు.

రష్యాపై అమెరికా యుద్ధం ఆత్మహత్యాసదృశం

క్రుశ్చేవ్ హెచ్చరిక: పృథ్విని బుగ్గిచెయ్యవద్దని అభ్యర్థన

సోఫియా, మే 20 : సోవియెట్ రష్యాపై యుద్ధపు "మీట" నొక్కడం ఆత్మహత్యా సదృశమని గ్రహించివలసిందిగా అమెరికా అధ్యక్షుడు శ్రీ కెనెడీని సోవియెట్ ప్రధాని శ్రీ నికితా క్రుశ్చేవ్ హెచ్చరించారు.

నిన్న నిక్కడ 2,50,000 మంది పాల్గొన్న సభలో శ్రీ క్రుశ్చేవ్ ప్రసంగిస్తూ శ్రీ కెనెడీని ఉద్దేశించి "మీలో కనీసం సమబలం కలవారిని బెదరించడం వివేకమా?" అని ప్రశ్నించారు.

కొన్ని పరిస్థితులలో రష్యాపై మొదటి దెబ్బ అమెరికా తీయగలదని శ్రీ కెనెడీ ఇటీవల చేసిన ప్రకటన గురించి ప్రస్తావించి, శ్రీ కెనెడీ తన పూర్వపు అధ్యక్షుని ధోరణిలోనే పెద రింపులు విసిరినారని, అయితే దరిమిలా వైఖరి మార్చి మెత్తటి మాటలు ప్రయోగిస్తున్నారని, ఏమైనా నోటివెంట ఒకమారు వెలువడినమాటలు శిలాక్షరాలై నిలచిపోతవని చెప్పారు.

రష్యాపై యుద్ధపుమీట నొక్కడం ఆత్మహత్యాసదృశమేమంటూ రష్యాకూడా అత్యాధునిక అస్త్రాలతో తిరిగి దెబ్బ తీయగలదని స్పష్టంచేశారు.

సామ్రాజ్యవాదుల విధానంవల్ల ఉద్రిక్తతలు పెరిగిందంటూ యుద్ధమే సంభవిస్తే పృథ్విలో అగ్నిజ్వాలలు తగని స్థలమంటూ వుండబోదని హెచ్చరించారు.

పాలస్తీనా సభలో శ్రీ క్రుశ్చేవ్ ప్రసంగిస్తూ శ్రీ కెనెడీని ఉద్దేశించి "మీలో కనీసం సమబలం కలవారిని బెదరించడం వివేకమా?" అని ప్రశ్నించారు.

కొన్ని పరిస్థితులలో రష్యాపై మొదటి దెబ్బ అమెరికా తీయగలదని శ్రీ కెనెడీ ఇటీవల చేసిన ప్రకటన గురించి ప్రస్తావించి, శ్రీ కెనెడీ తన పూర్వపు అధ్యక్షుని ధోరణిలోనే పెద రింపులు విసిరినారని, అయితే దరిమిలా వైఖరి మార్చి మెత్తటి మాటలు ప్రయోగిస్తున్నారని, ఏమైనా నోటివెంట ఒకమారు వెలువడినమాటలు శిలాక్షరాలై నిలచిపోతవని చెప్పారు.

రష్యాపై యుద్ధపుమీట నొక్కడం ఆత్మహత్యాసదృశమేమంటూ రష్యాకూడా అత్యాధునిక అస్త్రాలతో తిరిగి దెబ్బ తీయగలదని స్పష్టంచేశారు.

సామ్రాజ్యవాదుల విధానంవల్ల ఉద్రిక్తతలు పెరిగిందంటూ యుద్ధమే సంభవిస్తే పృథ్విలో అగ్నిజ్వాలలు తగని స్థలమంటూ వుండబోదని హెచ్చరించారు.

గౌహతిలో స్వల్ప భూకంపం

గౌహతి, మే 20: గౌహతి పట్టణంలో నేటి తెల్లవారు రూమున కొద్ది సెకనుల కాలము తీవ్రంగా భూమి కంపించింది. ఈ భూకంపం వల్ల పట్టణంలో ప్రాణనష్టం కాని, మరేలాంటి నష్టము కాని సంభవించలేదనితెలియవచ్చింది.

షోంబేతో చర్చలు

ఫలితం విషయంలో అదౌలా ద్వైధీభావం

లియోపాల్డ్‌విల్లే, మే 19: కటంగా భవిష్యత్తు విషయమై తాయూ శ్రీ షోంబే జరుపబోతున్న సంప్రతింపుల ఫలితం గురించికూడా రాజకీయవర్గాలకు వున్నంత ఆశాభావం కేంద్రప్రభుత్వానికి లేదని కాంగో ప్రధాని అదౌలా ఇవ్వాళే అన్నారు.

వీరిరువురి సంప్రతింపులు గత మాసంలో కొంతకాలం జరిగి ఆగిపోయిన సంగతి తెలిసిందే. వాటిని మళ్లీ కొనసాగించేందుకు నిన్నటి శ్రీ షోంబే ఇక్కడికి వచ్చారు. నేడు ఉభయులూ కలుసుకొనటానికి కొంచెముందు శ్రీ అదౌలా పత్రికల వారితో గోష్ఠి జరుపుతూ పైఅభిప్రాయం వెల్లడించారు. అయితే, ఇకమీదట ఈ సంప్రతింపులను రహస్యంగా సాగించవలసిన అవసరంలేదని శ్రీ అదౌలా అన్నారు.

సంజీవరెడ్డి జన్మదినోత్సవం

నగరంలో ఉత్సవాలు

హైదరాబాదు, మే 20: ఆంధ్రప్రదేశ్ యువజన సంక్షేమ సంఘంవారు నిన్న ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి 50 వ జన్మదినోత్సవమును అత్యుత్సాహముతో జరిపారు. సభకు అధ్యక్షత వహించిన శ్రీ కె. ఎం. ఖాన్ శ్రీ సంజీవరెడ్డి జీవితము యువకులకు మార్గదర్శకముగావాలని అన్నారు. శ్రీ వరసింగరావు వందన సమర్పణచేశారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి జన్మదినోత్సవము సందర్భమున బషీర్‌బాగ్ నగర్ లేబరు కాలనీలో హరిజన్ యువజన సంఘం అధ్యక్షుడు శ్రీ నర్సిమల్ అగ్రవాలుతో ప్రార్థనాసమావేశము జరిగింది. ప్రజల అభివృద్ధికోసము చేస్తున్న కృషిని సభాధ్యక్షుడు అభినందించారు.

శ్రీయుతులు ఎం. శివశంకర్, దత్తానగా, డి. తులసీదాస్, శ్రీ సంజీవరెడ్డికి అభినందనలు తెలిపారు. సంఘసేవకులు శ్రీ అజీజ్ బండేఅలీ కూడా మాట్లాడారు.

ఉపఎన్నిక

మద్రాస్, మే 20: మద్రాస్ కార్పొరేషన్‌కు 16 వ డివిజన్‌నుండి ఉపఎన్నికకు ఇవాళ పోలింగ్ జరిగింది. పోలింగ్ చురుకుగా సాగుతూవుంది. మధ్యాహ్నమునకు 50% ఓటుచేసి వుంటారు. కమిషనర్ పోలింగ్ కేంద్రాలను మాచి పోలింగ్ చురుకుగా వున్నందున, అదనపు సిబ్బందిని సమకూర్చారు. కాంగ్రెసు తరపున శ్రీ లోకయ్య నాయుడు, డి. యం. కె. తరపున శ్రీ గోవిందస్వామి పోటీ చేస్తున్నారు. ఓట్ల లెక్కింపు రేపు ఉదయం 9 గంటలకు కార్పొరేషన్ స్టేడియంలో జరుగుతుంది.



విశాఖపట్నంలో శ్రీ ప్రహ్లాదసింగ్ (డి. ఐ. జి.) కంట్రోల్ రూమ్‌కి వార్త అందజేస్తున్న దృశ్యం

ఒకేరోజు 3 వేలమంది నూతన రాష్ట్రపతి దర్శనం

న్యూఢిల్లీ, మే 20 :

రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్‌ను కలుసుకునేందుకై వచ్చిన, అన్ని తరగతులకు చెందిన 3 వేలమంది ప్రజలతో రాష్ట్రపతిభవనం నేటి ఉదయం క్రిక్కిరిసిపోయింది.

ఇలా వచ్చినవారిలో సిక్కుల ప్రతినిధివర్గనాయకులుకూడా వున్నారు. అందరూ ముకుళితహస్తులై రాష్ట్రపతిని అభినందించగా, రాష్ట్రపతి ప్రత్యభివాదంచేశారు.

హైదరాబాద్ వారితో తెలుగు చిదంబరంవారితో తమిళం

రాష్ట్రపతికి ఫిర్యాదులు, విజ్ఞప్తులు సమర్పించటానికి వచ్చినవారు గూడా వీరిలో కొందరున్నారు. మిగిలిన వారందరూ కేవలం ఆయన 'దర్శనానికి' వచ్చారు.

రాష్ట్రపతి, 'అశోకా' గదిలో వీరితో గంటన్నరపైగా మాట్లాడుతూ గడిపారు.

హైదరాబాద్ నుంచి వచ్చినవారితో తెలుగులోను, చిదంబరంనుంచి వచ్చిన మరికొందరితో తమిళంలోను. అమృతసర్ నుంచి వచ్చిన ఒకసిక్కు ప్రతినిధి వర్గంతో హిందీలోను ఆయన మాట్లాడారు.

పురుషులు, స్త్రీలు, పిల్లలు రాష్ట్రపతి డా. రాధాకృష్ణను యిట్లా దర్శించటం యిది రెండవసారి.

క్రిందటి బుధవారంనాడు ఆయన దాదాపు 250 మందిని కలుసుకున్నారు.

నేడు దర్శనానికి వచ్చిన వారిలో ఈమారు 200 మందిదాకా ఏవేవో విజ్ఞప్తులు తెచ్చారు. వీరిలో ఎక్కువభాగం స్త్రీలు. ఒక నెంపకండ్ల మంచి అక్షరధారులు ప్రవహిస్తూ ఉండగా చంకలో పిల్లలను వేసుకుని వీరు రాష్ట్రపతిని సమీపించారు. మృత్యువాత పడనున్న తమ పుత్రుడినో, భర్తనో, లేదా దగ్గర బంధువునో దయజూడవలసినదిగా వారు రాష్ట్రపతిని అడిగారు.

ప్రభుత్వోద్యోగంలో ఉన్న తన ఏకైక పుత్రుణ్ణి కొద్దిరూపాల క్రిందటి లోప్పోయిన ఒక తల్లి, రాష్ట్రపతికి తన దుఃఖగాథను వివరిస్తూ ప్రభుత్వం కట్టించిన గృహం నుంచి క్వార్టర్స్‌తనను వెడలగొట్టనున్నారని తిలదాచుకోటానికి తనకు వేళగాగా ఏడీలేదనీ విన్నవించుకున్నది. ఇప్పుడు ఉంటున్న చోటనే ఉండనీయవలసినదిగా ఆమె వేడుకొన్నది. రాష్ట్రపతి ఆమె చెప్పినదంతా సావధానంగా విని ఆమె అభ్యర్థనను పరిశీలిస్తానని వాగ్దానం చేశారు.

ఇంజనీరింగ్ కళాశాలలో ప్రవేశానికి సిఫార్సు

నేడు రాష్ట్రపతిని దర్శించిన వారందరిలోను 18 ఏండ్ల వయస్సుగల విద్యార్థి మంచిఘటికుడుగా కనిపించాడు. "ఇంజనీరింగ్ కళాశాలలో చేరటానికి మీరు సిఫార్సుచేస్తారా?" అని అతడు అడిగాడు.

తాను ప్రథమశ్రేణిలో బి. ఎస్. సి. ప్యాసైనానని పిలనీ ఇంజనీరింగ్ కళాశాలలోతన దరఖాస్తును రెండుసార్లు నిరాకరించారనీ యీ విద్యార్థి చెప్పుకున్నాడు. తన దరఖాస్తును సిఫార్సు చేయటానికి మంచిపలుకుబడిగల వ్యక్తిని ఎవరినీ తాను ఎరిగిఉండక పోవటమే యిందుకు కారణమని అతడు చెప్పాడు.

ఈ విద్యార్థి పరిస్థితి డా॥ రాధాకృష్ణను బాగా కదలించివేసినట్లు కనిపించింది. అందరినీ పంపివేసిన తరువాత ఆ విద్యార్థిని ఆయన తనగదిలోనికి పిలుచుకొని పోయారు.

సిక్కు ప్రతినిధివర్గంవారు, పంజాబ్ హిందువులు సిక్కులను అవమానిస్తున్నారని ఫిర్యాదుచేశారు. అందుకు హిందువుల వందరినీ మొత్తంగా దుయ్యబట్టవద్దనీ, దుష్టులైనవారు అన్ని మతాల్లోను ఉన్నారనీ డా॥ రాధాకృష్ణ వారితో అన్నారు.

శాసనపరిషత్ ఎన్నికలు

నల్గొండ స్థానికసంస్థలనుంచి శ్రీ శంకర్రావు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, మే 20 : నల్గొండ స్థానికసంస్థల నియోజక వర్గంనుంచి శాసన పరిషత్తుకు జరిగే ఎన్నికకు కాంగ్రెసు అభ్యర్థిగా నల్గొండజిల్లా కాంగ్రెసుసంఘం ఉపాధ్యక్షుడు శ్రీ జి. హెచ్. శంకర్ రావును ఎన్నికచేసినట్లు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసుసంఘం అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటిబ్రహ్మయ్య ప్రకటించారు.

శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలలోని స్థానికసంస్థల నియోజక వర్గాలకు కాంగ్రెసు అభ్యర్థులను రేపు ప్రకటిస్తారు.



పత్రికా రచనలో ఉత్తమ ప్రమాణాలు

పారిస్‌సభలో ఎటాచీ విజ్ఞప్తి

పారిస్, మే 18: ఆసియాలో జర్నలిజమొక వృత్తిగా అందులో ఉత్తమ, ఉన్నత ప్రమాణాలు సృష్టించాలని కృషి చేసే జర్నలిస్టులు లేకపోతే మనకు యిబ్బందిగా వున్నదని" ఇంటర్నేషనల్ ప్రెస్ ఇన్‌స్టిట్యూట్ 11 వ వార్షిక సమావేశంలో ఆ సంస్థ యొక్క ఆసియా ప్రతినిధి శ్రీ ఎటాచీ చేసిన వ్యాఖ్యానించారు.

"ప్రజాస్వామ్య దేశాలు కూలిపోవని చెప్పలేకపోతే ఆసియాలో చాలా వున్నాయి. యింగువలో కొన్ని ఎంటిలో సామ్యవాదం యెత్తులే కుంటుపడిపోయిన పరిస్థితి వున్నదని" ఆయన యీ సమావేశంలో తన నివేదికను సమర్పించిన శ్రీ ఎటాచీ చెప్పుకొన్నారు.

ఈ సంస్థలలో 1850 మంది సభ్యులున్నారు. సంపాదకులు, వార్తాసంస్థల అధిపతులు, యితర పత్రికేయులు అందరూ వున్నారు. 40 కన్యూనిస్టేతర దేశాల కేంద్రాలలో సభ్యత్వమున్నది.

శ్రీ ఎటాచీ "యిప్పుడు రెండు రకాల వ్యవస్థలున్నాయి" అన్నారు. 'ఒకటి అన్నిటికంటే మిన్నదనీ, తమ ఆర్థిక లాభాలనుమాత్రం చూసుకుంటూ, రాజకీయలాభాలనుకూడా పొందుతూ ప్రచురణకర్తలూ తర్వాతి అభిరుచున్న జర్నలిస్టు సంఘాలు, యూనియన్‌లు. వీరుకూడా కేవలం తమ ఆర్థికాదాయాభివృద్ధికే పాటుపడుతూ వుంటారు. అంచేత పత్రికా రచన అనేది ఒక వృత్తిగా ఉన్నత ప్రమాణాలను స్థాపించగల కార్యక్రమం ఆసియాలో లేదు" అని చెప్పారు.

"నేరాలు, సెన్సేషనల్ విషయాలు మున్న గనని ప్రచారంతో సొమ్ము సంపాదించటం మానివేయాలని" మైమ్సులఫ్ ఇండియా ప్రతినిధి శ్రీ జైన్ అన్నారు. 'ఇతర సాంఘిక విషయాలలో యువతకు ఉత్సాహం కలిగించాలని' ఆయన కోరారు.

కార్యవర్గాధ్యక్షుడుగా శ్రీ జాన్ అలెన్ ఎన్నిక

పారిస్, మే 18. ఇక్కడ మూడునాళ్లుగా జరుగుతున్న అంతర్జాతీయ పత్రికలసంస్థ ప్రతినిధుల వార్షిక సమావేశం గురువారం ముగిసింది.

లండన్ 'ఎకనమిస్ట్' పత్రికా సంపాదకులు శ్రీ జె. యార్ లూక్ పాసే [illegible] గా తీయ పత్రికలసంస్థ నిర్వహణ సంఘ అధ్యక్షులుగా స్వీడిష్ బ్రాడ్ [illegible] ఎంపికై ఉపాధ్యక్షులు [illegible] ఆస్ట్రేలియన్ పార్లమెంటు 1954 లో పైన్ [illegible] భారత్‌లో జరిపిన ప్రతినిధి శ్రీ కె. కె. [illegible] ఎన్నిక [illegible]

రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్, వారంలో రెండురోజులు ఉదయంపూట ప్రజలను స్వయంగా కలుసుకొనాలని నిర్ణయించుకున్నారు. ఆ ప్రకారం మే 16 న మొదటిదఫాగా తనను కలుసుకొనడానికివచ్చిన పౌరప్రతినిధులతో రాష్ట్రపతి మాట్లాడుతున్న చిత్రం.

చైనాతో చేతులు కలుపుతున్న పాక్ చౌబారు రాజకీయాలు

పాకిస్తాన్ ఏమార్పుకు ప్రయత్నించినా యుద్ధవిరమణ ఒప్పందానికి స్వస్తేనని మీనన్ హెచ్చరిక

ఇండోర్, మే 19:

"సరిహద్దు సమస్యపై పాశ్చాత్య మిత్రరాజ్యమైన పాకిస్తాన్ చైనాతో చేతులు కలిపి చవకబారురాజకీయాలకు పూనుకుంది. పాకిస్తాన్ ఏవిధమైన మార్పుకుగానీ, లేక యుద్ధవిరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించటానికిగానీ ప్రయత్నిస్తే భారత్‌కు సంబంధించినంతవరకూ కాశ్మీర్ యుద్ధవిరమణ ఒప్పందం అంతరిస్తుంది" అని రక్షణమంత్రి శ్రీ కృష్ణ మీనన్ నేడిక్కడ జరిగిన ఒక బ్రహ్మాండమైన బహిరంగసభలో హెచ్చరించారు.

పాకిస్తాన్ వైఖరి, ఎత్తుగడలు కేవలం అవకాశవాదంతో కూడుకున్నవనీ, రాజకీయకారణ ప్రేరేపితాలనీ శ్రీ మీనన్ అన్నారు.

'అంతర్జాతీయ వ్యవహారాలలో పాకిస్తాన్ ఒక బాధ్యతగల దేశంగా వ్యవహరించటం నేర్చుకోవాలి' అని శ్రీ మీనన్ [illegible] పూర్తిగా [illegible] ఇది సమగ్రం. తిరుగు [illegible] ఎలా చేయటానికి పాకిస్తాన్ ప్రయత్నించినా భారతి ప్రజలు సహించరు. పాశ్చాత్యమిత్రరాజ్యాలు భారత్‌లో జరిపిన ప్రతినిధి శ్రీ కె. కె. [illegible] లేదు.'

"[illegible] పాకిస్తాన్ తగరాట్టల్లు మనపై సైనిక భారం అధికమైంది. ఏ దేశానీ మనం రెచ్చగొట్టం. కాని ఎవరైనా మనను గత్యంతరంలేని పరిస్థితివరకు రెచ్చగొడితే వారిని తిప్పికొడతాం. మాతృభూమి కొరకు సమస్త త్యాగాన్నీ చేస్తాం.'

'ఆధునిక పరిస్థితుల్లో సేనలూ ఆయుధాలనూ సమకూర్చుకోక తప్పదు. అందుకే సమకూర్చుకున్నాం. అవసరమైనప్పుడు వాటిని వినియోగిస్తాం.'

మన సరిహద్దులు సుదీర్ఘమైనవి. అందులోని ప్రతి అంగుళానికీ సైనికులతో రక్షణ సమకూర్చటం అసాధ్యం. నిజమైన రక్షణ ప్రజలలోనే ఉంది. దురాక్రమణదారుకి వ్యతిరేకంగా వారంతా ఒకటిగా నిలబడటంలోనే ఉంది అని రక్షణ మంత్రి అన్నారు.

సాంఘిక న్యాయం లేనిదే స్వేచ్ఛ కర్థంలేదనీ, భారతి జాతి అస్తిత్వానికి ప్రజల ఆర్థిక పాత్రాధిక్యం భావ [illegible] ఆవశ్యకతనుని శ్రీ మీనన్ అన్నారు.

శాంతియుత సహజీవనం, పరస్పర శాంతి, దేశంలో భాషా సమైక్యత సోషలిజాలు భారతి లక్ష్యాలని [illegible] అన్నారు.

జాతీయ ప్రణాళికల ద్వారా దేశంలో సాంఘిక న్యాయాన్ని స్థాపించటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయనీ ప్రజలంతా సమైక్యంగా నిలచి కులమతవర్గతత్వాలకు వ్యతిరేకంగా పోరు సాగించాలనీ శ్రీ మీనన్ అన్నారు.

ఇంతకుముందు శ్రీ మీనన్ స్థానిక కాంగ్రెస్‌వారు లేర్పాటుచేసిన మతతత్వ వ్యతిరేక మహాసభను ప్రారంభిస్తూ పాక్ సైన్యం భారతి ప్రాంతాలపై దురాక్రమణ చేశాయనీ, అవి దురాక్రమణను ఖాళీచేసితీరాలనీ అన్నారు. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ మండ్లాయ్ ఈ సభకు అధ్యక్షతవహించారు.

కాశ్మీర్ సమస్య భారత్‌కొక అగ్నిపరీక్షలాంటిదనీ, ఇంతవరకూ తమ ప్రజలకు బ్యాలెట్‌పత్రం ఎలావుంటుందో కూడ చూపించని పాకిస్తాన్‌కు కాశ్మీరులో జనవాక్యసేకరణ జరగాలని కోరే హక్కు లేదనీ ఏనాడో తేలలో అంతర్భాగమైన కాశ్మీర్‌లో జనవాక్య సేకరణ జరుగటానికి భారత్ వ్యతిరేకనీ ఆయన అన్నారు.

"దేశ విభజన జరిగింది. పాకిస్తాన్ ఏర్పడింది. మతగల భారతీయులెవరూ ఈ విభజనను అంతా చేయాలని కోరటంలేదు. పాకిస్తాన్ తనగడ్డపై సంపద పెంపొందించుకోవాలని కోరుతున్నాం కాని మనగడ్డపై కాదు. కాని ఆ పాకిస్తాన్ మన కాశ్మీర్ ప్రాంతాన్ని ఆక్రమించింది" అన్నారు శ్రీ మీనన్.

జనసంఘం, ముస్లింలీగ్ లవంటి మతపక్షాలను తీవ్రంగా విమర్శించి, 'మహాత్మాగాంధిని హత్యచేసిన శక్తులు తిను చేరుమార్చుకున్నాయేకాని తిమవిధానాలను కాదు' అని శ్రీ మీనన్ అన్నారు.

శ్రీ మీనన్ నేడు ఇక్కడి మదన్ మోహన్ మాలవ్యా హాస్టల్‌కు ప్రారంభోత్సవం జరిపారు. ఈ హాస్టల్‌ను మూడులక్షల వ్యయంతో 104 మంది విద్యార్థులకు సదుపాయం కలిగిస్తూ నిర్మించారు.

రక్షణమంత్రి నేడు ఇక్కడికి 15 మైళ్ళదూరంలో మహా కంటోన్మెంటుకువెళ్లి అక్కడి రక్షణశాఖ సంస్థలనుకూడ పరిశీలించారు.

ఆసియా రాజ్యాలకు అధిక సహాయం

ఆస్ట్రేలియన్లకు స్కాట్ విజ్ఞప్తి

మెల్‌బోర్న్, మే 18: ఆసియా రాజ్యాలకు సహాయం చేయటానికి అధిక కృషి సల్పవలసిందిగా ఇటీవల భారతదేశం, పాకిస్తాన్‌లో ఏడువారాల పాటు పర్యటించి వచ్చిన డేవిడ్ స్కాట్ దంపతులు ఆస్ట్రేలియన్లకు విజ్ఞప్తి చేశారు.

అంతర్జాతీయ సంఘసేవసమావేశంలోని ఆగ్నేయ ఆసియా ప్రాంతీయ సమావేశంలో వారు ఆస్ట్రేలియా ప్రతినిధులుగా పాల్గొన్నారు. శాంతిస్థాపనకు ఆహార సహాయోద్యమం సందర్భంలో వారు భారత్‌లోని వివిధ ప్రాజెక్టులను సందర్శించారు.

ఆస్ట్రేలియా యిచ్చిన నిధులు భారత్ ప్రారంభించిన ప్రాజెక్టుల నిర్మాణానికివినియోగపడుతున్నాయనీ, ఆ ప్రాజెక్టుల సక్రమ నిర్వహణకు కూడా ఆర్థికసహాయం అవసరమేనని శ్రీ స్కాట్ అన్నారు.

భారతదేశంలో స్కాట్ దంపతులు కుష్ఠువిరాసా కేంద్రాన్ని, అహ్మదాబాదు సమీపంలోని గంగాజల విద్యాపీఠ విశ్వవిద్యాలయాన్ని, మద్రాసులోని బహిష్కృత బాలబాలికల పాఠశాలను సందర్శించారు. చివరన్నింటికీ తమ వుద్యమం అధిక సహాయాన్నిస్తున్నది.

కుష్ఠు కేంద్రం ఆస్ట్రేలియాలోని పశ్చిమాంధ్రుల పద్ధతిలో నడుపబడుతున్నదనీ, కేంద్రంలో 600 మంది కుష్ఠురోగులు పనిచేస్తున్నారనీ, ప్రత్యేక పనిముట్లతో వారు నూలు వడకటం, నేతపని చేయటం, తకరాన్ని తయారుచేయటం మరూహాలం కొల్పుతున్నదని శ్రీమతి స్కాట్ అన్నారు.

కొలంబో ప్రణాళికన్నా ఇట్టి స్వచ్ఛందసేవ ప్రజలకు సన్నిహితంగా వుంటుందని ఆమె అన్నారు.

ఎన్నికలలో కాంగ్రెస్ ఓటమి

మద్రాసు ముఖ్యమంత్రి విజ్ఞప్తి

ఉదకమండలం, మే 17: ఫిబ్రవరిలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో దుష్ప్రచారమువలన కొన్ని స్థానాలలో కాంగ్రెసు ఓడిపోయి వుండవచ్చనీ, కొంతమంది ఓటర్లు అజ్ఞానమువలన వ్యక్తిగత ద్వేషముతో కాంగ్రెసు వారికి వ్యతిరేకముగా పనిచేసి వుండవచ్చని మంగళవారంనాడు ఇక్కడ ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి శ్రీ కామరాజు చెప్పారు.

పశ్చిమ నేపాల్ సైనిక స్థావరాలు విప్లవకారుల వశం

సంఘర్షణలో 11 మంది పోలీసుల మృతి

పాట్నా, మే 19: పశ్చిమ నేపాల్‌లోని గుల్మీ, పైథాన్ జిల్లాలలోవున్న రాణాలూ, కొపలా కేంద్రాలూ ఇంచుమించు అన్నీ గత పక్షంరోజుల్లో తిరుగుబాటుదార్ల వశం అయినట్లు నేపాలీ కాంగ్రెస్ వర్గాలవారు నేడిక్కడ తెలిపారు.

ఆ ప్రాంతాలలో జరిగిన సంఘర్షణలలో 11 మంది నేపాలీ పోలీసులు హతులైనారనీ, తిరుగుబాటుదార్లకు ఎట్టి నష్టమూ కలుగలేదనీకూడా వారు చెప్పారు.

తిరుగుబాటుదార్లకు స్థానిక ప్రజల మద్దతు విశేషంగా వున్నందువల్ల అక్కడ్లా ప్రధాన కేంద్రాలలోవున్న పోలీసులూ, సైనికులూ ఇతర చోట్లకు వెళ్ళేందుకు జంకుతున్నారు. పశ్చిమ నేపాల్ ప్రజలలో అసంతృప్తి జ్వాలలు కొనసాగుతున్నట్లు అధికవర్గాలు తెలిపారు.

శ్రీ ఎర్నెస్టు కర్క్ మృతి

కోయంబత్తూరు, మే 19: శ్రీ ఎర్నెస్టుకర్క్ 92 వ ఏట నిన్నరాత్రి ఇక్కడ చనిపోయారు. ఈయన 1914 లో ఆనిబిసెంటుతోపాటు ఇంగ్లండు నుంచి వచ్చి ఇక్కడ స్థిరనివాసి అయ్యారు. హరిజనులు ఉద్యమంలో పాల్గొన్నారు. శ్రీ కర్క్ 'లెఫ్ అనే ఇంగ్లీషు మాసపత్రికను నిర్వహిస్తున్నారు. కోయంబత్తూరు రోటరీక్లబ్ గౌరవసభ్యులు.

మెక్సికోలో భూకంపం

మెక్సికోసిటీ, మే 20: ఈ నగరం నిన్న తీవ్రమైన భూకంపంతో కదలాడిపోయింది. ముగ్గురు మృతిచెందారు. భూమి సుమారు 80 సెకండ్లపాటు కంపించింది. 4 దక్షిణ రాష్ట్రాలలో కూడా భూమి కంపించినట్లు తెలిసింది.

వ్యవసాయోత్పత్తిమార్కెటింగ్: రైతులకు ఋణసౌకర్యాలు

మరింత సన్నిహితసయోధ్య అవసరం: సహకార మార్కెటింగ్ సదస్సులో శ్రీ రాచయ్య సూచన

మైసూరు, మే 19: వ్యవసాయోత్పత్తి సక్రమంగా విక్రయించబడేటట్లు చూచే సంస్థ లేకపోయినందువల్ల నే వ్యవసాయదారులు పలువిధములైన అసౌకర్యాలకు లోనవుతున్నారని మైసూరు వ్యవసాయశాఖ మంత్రి శ్రీ బి. రాచయ్య నేడిక్కడ 'సహకార మార్కెటింగ్' సదస్సుకు ప్రారంభోత్సవం చేస్తూ చెప్పారు.

గత క్షణాదిరాష్ట్రాలకు ఈ సదస్సును కేంద్ర సహకార జనరల్ కౌన్సిల్, సహకార మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసింది. మైసూరు, మద్రాసు, కేరళ, ఆంధ్రప్రదేశ్ ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొంటున్నారు. కేంద్ర సమాజ మంత్రిత్వశాఖ సహాయ కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. పూరి స్వాగతం చెప్పారు.

శ్రీ రాచప్ప ఇంకా ఇలా అన్నారు: సహకార పంథాలో వ్యవసాయదారులను వ్యవస్థీకరించడం అవసరమైనది. తత్ఫలితంగా ప్రతిరామ్రంలో వివిధ యిలలో స్థానికఅవసరాలనుబట్టి సహకార రంగంలో కృషిచేసేవారి ఉత్సాహాన్నిబట్టి సహకార మార్కెటింగ్ సంస్థలు ఏర్పాటుచేయబడినవి.

వ్యవసాయోత్పత్తి, రైతులకు తగిన ప్రతిఫలం వచ్చేటట్లుగా విక్రయించబడాలంటే, వ్యవసాయోత్పత్తి మార్కెటింగ్‌తో ఋణసౌకర్య సంబంధము ఇప్పటికంటే మరింతసన్నిహితంగానూ, సమర్థనీయంగానూ అమలుజరగాలి. మార్కెటింగ్, వ్యవసాయోత్పత్తి పరిశీకరణ సౌకర్యాలను పెద్దఎత్తున విస్తృతి పరచేందుకు ఆర్థికలోపం అడ్డంకి అవుతున్నది. ఇందుకు సంబంధించిన సంస్థల అవసరాలకు తగిన ఋణాలివ్వడంలో స్టేట్ బ్యాంక్ కూడా ప్రముఖపాత్ర నిర్వహించవలసివున్నది. రెండవ ప్రణాళికా కాలంలో గిడ్డంగుల నిర్మాణం సంతృప్తికరంగా జరిగింది. మార్కెటింగ్ సంస్థలబలి 'ప్రాసెసింగ్' సంస్థలుకూడా ఆర్థిక చిక్కులకు లోనవుతున్నవి."

రస్సెల్ 90 వ జన్మదినోత్సవం

మాక్, కెనెడీ మినహా ప్రముఖుల అభినందనలు

లండన్, మే 18: ప్రముఖ బ్రిటిష్ తత్వవేత్త, రచయిత, అణ్వస్త్ర వ్యతిరేక ఉద్యమ నాయకుడు ఎర్ల్ (లార్డ్) బర్ట్రాండ్ రస్సెల్ నేడు తమ 90 వ జన్మదినోత్సవం జరుపుకున్నారు.

ఈ సందర్భంగా ఆయనకు ప్రపంచం నలుమూలలనుండి అభినందన సందేశాలు వచ్చాయి.

అభినందన లందచేసిన ప్రముఖులలో భారతి ప్రధాని శ్రీ నెహ్రూ, రష్యా ప్రధాని శ్రీ క్రుశ్చేవ్, ఉథాంట్, క్వామేనుక్రుమా, జూలియస్ నైరేరె కౌండా ప్రభృతులు ఉన్నారు.

అభినందనలు పంపనివారిలో ముఖ్యులు బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్, అమెరికా అధ్యక్షుడు శ్రీ కెనెడీ

నేను ఇన్నాళ్లు జీవించటం దైవికం

నేడు 90 వ జన్మదినోత్సవాన్ని జరుపుకొంటున్న బ్రిటిష్ తత్వవేత్త శ్రీ రస్సెల్ తాము ఇన్నాళ్లు జీవించటం కేవలం ఒక గుడి (ఫ్లుక్) అని అన్నారు.

లండన్‌లోని తమ గృహంలో తన్ను అభినందించ వచ్చిన విలేకరులతో ప్రసంగిస్తూ శ్రీ రస్సెల్ 'నేను బాగా పాత్ర తగుతాను. గత 70 సంవత్సరాల నుండి దాదాపు పగలంతా నిర్విరామంగా పైప్ కొలుస్తూనే వున్నాను' అంటూ ప్రక్కనే మేజాపైవున్న పగం ఖాళీ చేసిన విస్కీ సీసాలను చూచి 'సారాయి అంటే నాకిష్టం. త్రాగుతుంటాను' అన్నారు శ్రీ రస్సెల్.

'పాత ప్రతీకార రాజ్యాల ప్రభుత్వాలు మానవజాతి నే అంతరింపజేసే వైపు పురోగమించటం నాకు చాల ఆందోళన కలిగిస్తున్నది. కిరీరంలో కేక్ ఉన్నంతవరకూ దీనిని వ్యతిరేకిస్తూ పోరాటం సాగిస్తాను' అని శ్రీ రస్సెల్ అన్నారు.

జూన్‌లో అణ్వాస్త్ర పరీక్షల నిరసన సమావేశం

న్యూఢిల్లీ, మే 18: వచ్చే జూన్‌లో అణ్వాస్త్ర పరీక్షల నిరసన సమావేశాన్ని ఏర్పాటుచేయటానికి గాంధి శాంతి సంస్థ నిశ్చయించుకున్నది.

సంస్థ కార్యనిర్వాహక సమితి నిన్న ఇచట శ్రీ ఆర్. ఆర్. దివాకర్ అధ్యక్షతన సమావేశమయ్యింది. సమావేశానికి రాష్ట్రపతి డా॥ ఎస్. రాధాకృష్ణన్, ప్రధాని శ్రీ నెహ్రూ, ఆచార్య కృపలానీ, సమితి సభ్యులు, సమితి కార్యదర్శి, శ్రీ జి. రామచంద్రన్ హాజరయ్యారు.

జూన్ 16, 17, 18 తేదీల్లో సమావేశాన్ని జరపటానికి సమావేశానికి వివిధ రంగాల్లో శాంతి స్థాపనకు కృషిచేసిన ప్రఖ్యాత శాస్త్రజ్ఞులు, రచయితలు, వివేకవంతులను ఆహ్వానించటానికి సమితి నిర్ణయించింది.

ఇందుకుగాను మాజీ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. ఢేబర్ అధ్యక్షులుగా ఒక ఉప సమితిని ఏర్పాటు చేశారు.

అణ్వాస్త్ర పరీక్షల రద్దుకు గడువు

జెనీవా, మే 19: అన్నిరకాల అణ్వాస్త్ర పరీక్షల రద్దుకు గడువు సుమారుగా ఏడు నిర్ణయించదగినదనే ప్రతిపాదనకు ఒక మరుక్షణపై అమెరికా ప్రతినిధి శ్రీ ఆర్థర్ డీన్ అంగీకరించారు.

అమెరికా, రష్యాలు అణ్వాస్త్ర పరీక్షలు కొనసాగించినమీదట పరీక్షల రద్దు పాటించబడాలని మెక్సికో ప్రతినిధి శ్రీ కెర్వో లో గడువు సూచించి వున్నారు.

అణుబాంబు యిచ్చిన ఏర్పాట్లతోపాటు అన్నిఅంశాలపై ఒడంబడిక జరిగితే తప్ప అణ్వాస్త్రాలుపాంచాలున్న రాజ్యాలు ఏ గడువును కట్టుబడి వుండరనే మరుక్షణమంటారు శ్రీ డీన్ విధించారు.

అర్జెంటినాలో రాజకీయ పక్షాల రద్దు

బ్యూనోస్ ఏర్స్, మే 20: అర్జెంటినా ప్రభుత్వం నిన్న దేశంలోని రాజకీయపక్షాలన్నిటినీ రద్దు చేసివేసింది. పార్లమెంటును కాలనిర్ణయంలేకుండా వాయిదా వేసింది.

దుమ్ము ధూళి నివారణ కాస్మెటిక్
'ZEPHROL'
Trade Mark
'జెఫ్రోల్' కాఫ్ సిరప్
తయారు చేసినవారు: మే అండ్ బేకర్ లిమిటెడ్
కస్టిబ్యూటర్లు: మే అండ్ బేకర్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
కలకత్తా • బొంబాయి • గౌహతి • మద్రాస్ • న్యూ ఢిల్లీ.

తెలుసుకొని బాగుండండి!
పిల్లలు ఎక్కువ అవటంవల్ల దరిద్రంతోపోరాడం అనుభవిస్తున్నాం
తక్కువ అవటంవల్ల అన్నిసుఖాలా హాయిగా ఉన్నాం!
మన అయ్యోక ఈ అనాగరిక యిలాగే ఉండాలంటే కొంగ కాలం పిల్లలు పుట్టకుండా చూడు చూడు రోవాలి
బాంపత్యసుఖాలు అనుభవించుచుండుకూడ, ఆపరేషను, మందులు లేకుండానే పుట్టకుండా చేసుకోడానికి ప్రపంచంలోని పెద్దడాక్టర్లు కనిపెట్టిన, చవుగ్గా సుమారు 60 సూచనాలు "సంతానము" అనే తెలుగు పుస్తకంలో వున్నాయి. అవసరం లేనప్పుడు గర్భం రాకుండా చేసే మార్గాలు, ప్రమాదాలు లేకుండా సుఖప్రసవమయి గర్భస్థశిశువులు ముందుగా తెలుకోవలసిన జాగ్రత్తలు, చనిపోయిన పిల్లలను రోగాలు లేకుండా, పుష్టిగా ఆరోగ్యంగా, చక్కనిపుట్టు లేకుండా పెంచే మార్గాలు, అవసరమైన దాక్టరు, మంత్రసానితోనూ పనిచేసే మార్గాలు, పంచ వారు 'సంతానము' అనే తెలుగు పుస్తకంలో వ్రాశారు. అనేక సంతోషకర సమస్యలను తెలిపే గల అపూర్వగ్రంథం. మీరు చదువతోరవలసిన పుస్తకం. వెల రూ 3.50 పోస్టు బిళ్ళలు ఉచితం. దేశసేవకులు, అశోకనగరు, ఏలూరు. ఆంధ్రకు ఉత్తరం వ్రాస్తే మీకు కూడ ఒక పుస్తకం వెంటనే తపాలా పోస్టు ద్వారా పంపబడును...

మేనర్స్ గ్రైప్ మిక్చర్ వాడండి
పాం వర్క్ రోజర్డో మేనర్స్ గ్రైప్ మిక్చర్ అత్యధిక ఆదరణం.
కూం నొప్పుంతో పోగొట్టును
కడుపుబ్బరమును నివారించును
శరీరాన్ని స్వస్థపరచి, నిద్ర పట్టించును.
చిరునవ్వుల చిలుకరింపులు చూడండి
ప్రతిరోజూ రాత్రి రెండు పాళ్ళు మేనర్స్ గ్రైప్ మిక్చర్ మీ పాపను ఆనందంగాను ఆరోగ్యంగాను వుంచును.
GEOFFREY MANNERS & COMPANY LIMITED
ASP/GM-17Tel

మీ గృహమునకు కావలసిన అత్యుత్తమమైనది
విశ్వమందలి 40 దేశములలో లక్షలాది ప్రజలు ఉషా పంకాలను కోరుతున్నారంటే, వాటి నాణ్యత, ఇంజనీరింగులోని సూక్ష్మమగు పరిశీలనమే కారణము.
ప్రపంచమందలి మకాం కార్ఖానాలలో కల్లా పెద్దదగు ఒక్క స్థలమందు నిపుణులగు పనివారలచే తయారు చేయబడిన ఉషా పంకాలు భారత దేశమందు అత్యధికముగా అమ్మబడు గౌరవమును పొందుచున్నవి.
మీరొక పంకాను కొనునప్పుడు, ఉషాను పూర్తిగా విశ్వసించి కొనండి.... నేడు అమ్మబడు పంకాలలో అది అన్నిటికన్న ఎక్కువగు ప్రచారమును పొందుచున్నది.
అత్యుత్తమమైనది
అన్ని సీలింగు ఫ్యానులకు జంట బాల్ బేరింగులు పనిచేయుట వల్ల దీర్ఘకాలము చెడిపోకుండ పనిచేయుట తద్యము.
ఉషా పంకాలు
ది జె ఇంజనీరింగ్ వర్క్స్ లిమిటెడ్, కలకత్తా-31.
విక్రయిస్తులు: మెసర్సు. ఉషా సేల్సు ప్రైవేట్ లిమిటెడ్, 120, ఆర్మీనియన్ వీధి, మద్రాసు-1

సౌవన్నా ఫౌమా పయనం

పారిస్, మే 19: లావోస్ తటస్థ విధానమల్ల వాయువడు శ్రీ సౌవన్నా ఫౌమా లండన్‌మీదుగా లాస్ ఏంజిలిస్ నేడు ఇయలు దేరి వెళ్లారు. లండన్‌లో లార్డ్ హోమ్‌ను ఆయన కలుసుకొంటారు.

దేశసమైక్యతకు రాజకీయ పార్టీలన్నీ సహకరించాలి

దేశీయమంత్రి శ్రీ శాస్త్రి విజ్ఞప్తి

అలహాబాద్, మే 19: 'దేశంలోని అన్నిరకాల రాజకీయపార్టీలు దేశ సమైక్యతకు పాటుబడా'లని కేంద్ర హోం మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడు విజ్ఞప్తిచేశారు.

తన నియోజకవర్గంలో పర్యటింపవచ్చిన శ్రీ శాస్త్రి హూణ ఉద్రిక్తతల విషయంలో కేంద్రప్రభుత్వం రక్షణ భద్రతను జాగ్రత్తను వహించిందని చెప్పారు. ఆయా రాష్ట్రాలకు ముఖ్యమంత్రులకు లేఖలను తగు జాగ్రత్తలకై హెచ్చరిక చేస్తూ రాయడమే గాక ప్రధాని కొందరికి తంతిలను కూడా యిచ్చారని శ్రీ శాస్త్రి తెలిపారు.

ఢిల్లీలో జూన్ 2 వ తేదీవాడు సమావేశమయ్యే సమన్వయ సమితి మండలికి దేశంలోని అన్ని రాజకీయపార్టీల ప్రతినిధులు హాజరవుతారని భావిస్తున్నామన్నారు.

అతర్వాత కాంగ్రెసు కార్యకర్తల సభలో మాట్లాడుతూ శ్రీ శాస్త్రి యిప్పుడు కాంగ్రెసు వారి పాత్రి తూరింది. వారు యిప్పుడు సమైక్యతి బాధపడు అంకితంకావాలి. ఆర్థిక విప్లవానికి పాటుపడాలి అని చెప్పారు.

చైనా విషయం ప్రస్తావించి వారి వైఖరిమాత్రే ప్రస్తుతం తిప్పి వేసుకున్న భాగంనుంచి వారు కదిలేటట్లులేదు. వాస్తవానికి చైనా రష్యాలకు విధానంలోను, తత్వంలోను కూడా చాలా తేడా అగుపిస్తున్నది." అన్నారు.

కాశ్మీరు విషయంలో నేరుగా సంప్రదింపులవల్ల పరిష్కారం సాధ్యమేమోగాని, మధ్యవర్తిత్వంవల్ల ప్రయోజనం లేదని శాస్త్రి పేర్కొన్నారు.

పాల కుండీల కోసం

జైలులో బార్బరా మూర్ నిరాహార దీక్ష

లండన్, మే 17: డా॥ బార్బరా మూర్ అనే ఆమె ఆమరణాంత నిరాహారదీక్షను గైకొని నేటికి 9 వ రోజు. నేడుకూడా వారు ఆహారం తీసుకొనటానికి నిరాకరించారు.

కోర్టు తీర్పుపై వారిని మే 8 వ తేదిన జైలుకు పంపారు. అప్పుడు వారు ఒక్కటే యాపిల్ మాత్రం తిన్నారు. తర్వాత త్యాగాన్ని అర్థించి తాము చనిపోయేవరకు నిరాహారదీక్ష వహిస్తామని వారు ప్రకటించారు.

డా॥ మూర్ వయస్సు 59 ఏళ్ళు. వారు తమ శాకాహార సిద్ధాంతాలను ప్రచారం చేయటానికి మూడు ఖండాలు నడిచివెళ్ళారు. పొరుగువారికి ఇబ్బంది కలిగేవిధంగా పెట్టుకున్న పూలకుండీలను నోటీసు బోర్డును తొలగించ వలసిందిగా కోర్టు డా॥ మూర్‌ను ఆజ్ఞాపించింది. కాని వారా పుత్తర్వును వుల్లంఘించినందున అరెస్టు చేయబడ్డారు.

నిన్న హైకోర్టులో వారు మళ్ళీ ఆ వస్తువులను తొలగించటానికి అంగీకరించక పోవటంతో తిరిగి జైలుకు పంపబడ్డారు.

ఆమె భర్త శ్రీ పోరీ మూర్ ఆ మె బ్రతికివున్నా లింకన్నో లేదని నిన్న రాత్రి అన్నారు.

డా॥ మూర్‌ను కొపలా వుంచబడిన బహుశా ఆస్పత్రికి మార్చాలని ఆలోచిస్తున్నట్టు జైలు అధికారులు పలుకడి చేశారు.

పాకిస్తాన్ ఏమార్పుకు ప్రయత్నించినా యుద్ధవిరమణ ఒప్పందానికి స్వస్తేనని మీనన్ హెచ్చరిక

"సరిహద్దు సమస్యపై పాశ్చాత్య మిత్రరాజ్యమైన పాకిస్తాన్ చైనాతో చేతులు కలిపి చవకబారురాజకీయాలకు పూనుకుంది. పాకిస్తాన్ ఏవిధమైన మార్పుకుగానీ, లేక యుద్ధవిరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించటానికిగానీ ప్రయత్నిస్తే భారత్‌కు సంబంధించినంతవరకూ కాశ్మీర్ యుద్ధవిరమణ ఒప్పందం అంతరిస్తుంది" అని రక్షణమంత్రి శ్రీ కృష్ణ మీనన్ నేడిక్కడ జరిగిన ఒక బ్రహ్మాండమైన బహిరంగసభలో హెచ్చరించారు.

పాకిస్తాన్ వైఖరి, ఎత్తుగడలు కేవలం అవకాశవాదంతో కూడుకున్నవనీ, రాజకీయకారణ ప్రేరేపితాలనీ శ్రీ మీనన్ అన్నారు.

'అంతర్జాతీయ వ్యవహారాలలో పాకిస్తాన్ ఒక బాధ్యతగల దేశంగా వ్యవహరించటం నేర్చుకోవాలి' అని శ్రీ మీనన్ [illegible] పూర్తిగా [illegible] ఇది సమగ్రం. తిరుగు [illegible] ఎలా చేయటానికి పాకిస్తాన్ ప్రయత్నించినా భారతి ప్రజలు సహించరు. పాశ్చాత్యమిత్రరాజ్యాలు భారత్‌లో జరిపిన ప్రతినిధి శ్రీ కె. కె. [illegible] లేదు.'

"[illegible] పాకిస్తాన్ తగరాట్టల్లు మనపై సైనిక భారం అధికమైంది. ఏ దేశానీ మనం రెచ్చగొట్టం. కాని ఎవరైనా మనను గత్యంతరంలేని పరిస్థితివరకు రెచ్చగొడితే వారిని తిప్పికొడతాం. మాతృభూమి కొరకు సమస్త త్యాగాన్నీ చేస్తాం.'

'ఆధునిక పరిస్థితుల్లో సేనలూ ఆయుధాలనూ సమకూర్చుకోక తప్పదు. అందుకే సమకూర్చుకున్నాం. అవసరమైనప్పుడు వాటిని వినియోగిస్తాం.'

మన సరిహద్దులు సుదీర్ఘమైనవి. అందులోని ప్రతి అంగుళానికీ సైనికులతో రక్షణ సమకూర్చటం అసాధ్యం. నిజమైన రక్షణ ప్రజలలోనే ఉంది. దురాక్రమణదారుకి వ్యతిరేకంగా వారంతా ఒకటిగా నిలబడటంలోనే ఉంది అని రక్షణ మంత్రి అన్నారు.

సాంఘిక న్యాయం లేనిదే స్వేచ్ఛకర్థంలేదనీ, భారతి జాతి అస్తిత్వానికి ప్రజల ఆర్థిక పాత్రాధిక్యం భావ [illegible] ఆవశ్యకతనుని శ్రీ మీనన్ అన్నారు.

శాంతియుత సహజీవనం, పరస్పర శాంతి, దేశంలో భాషా సమైక్యత సోషలిజాలు భారతి లక్ష్యాలని [illegible] అన్నార